APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 241 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, ఆగస్టు 11, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## వయనాడ్ బాధితులకు అండ

### క్షతగాత్రులకు మోడీ పరామర్శ

### ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం

### సిఎం పినరయ్‌తో కలసి సమీక్ష

### అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రధాని హామీ

**తిరువనంతపురం,ఆగస్టు10(పీపుల్స్ మోటివేషన్) :**

కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, ఇతర యవనాడ్ ఉన్నతాధికారులతో ప్రధాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. వయనాడ్‌లో కొండచరియలు విగిరిపడినప్పటి నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కుకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అ అండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పోయిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం నేను సిఎం పినరయి విజయన్‌తో మాట్లాడాను. మేము సహాయం అందజేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండచరియల ప్రకృతి విపత్తును ప్రధాని మోదీ శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢిల్లీ నుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటలకు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసుకున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయనాడ్ బయలుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్ మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకోని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.





## గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఎం రేవంత్

### పలు అంశాలపై అధికారులతో చర్చ

### సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం

**హైదరాబాద్,ఆగస్టు10(పీపుల్స్ మోటివేషన్) :**

అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్..

- మిగతా 2లో..

## మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం

### అమరావతిలో ఏర్పాటు చేయడం సముచితం

### కుప్పస్వామి చౌదరి విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు

**బాపట్ల,ఆగస్టు10(పీపుల్స్ మోటివేషన్):**

రాజధాని అమరావతిలో మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం ఏర్పాటు చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. మహనీయుల జీవిత చరిత్రలు నేటి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జాగర్లమూడిలో మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.. చీరాల రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వెంకయ్య నాయుడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. నిస్వార్థ సేవా మూర్తి మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి. దాతృత్వం, మానవత్వం, పాలన దక్షత, స్నేహ సౌరభం కలిగిన వ్యక్తి కుప్పుస్వామి. అన్నదానం కన్నా విద్యా దానం గొప్పదని చెప్పిన మహనీయుడు. అలాంటి వారి గురించి నేటి తరాలకు తెలియాలి. అమరావతిలో వారి చరిత్రలతో మ్యూజియం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు సైతం పల్లెల వైపు చూడని సమయంలో గ్రామాల అభివృద్ధికి వారు కృషి చేశారు. ఃరాజకీయ నాయకులకు సానుకూల దృక్పథం ఉండాలి. గత ప్రభుత్వంలో ఏపీ అసెంబ్లీలో బూతులు మాట్లాడారు. అలాంటి వారికి బూత్‌లో ఓట్లు వేయకుండా ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలి. రాజకీయాల్లో నేను ఒక్కటే మార్గం.. ఒక్కటే పార్టీలో ముందుకు సాగాను. పిల్లలందరూ అమ్మమ్మ, తాతయ్య, నాయనమ్మలతో గడిపే విధంగా తల్లిదండ్రులు పోత్సహించాలి. అలా చేస్తేనే వారికి మన సంప్రదాయాలు, విలువలు తెలుస్తాయి. నా చిన్నతనంలోనే మా అమ్మ గేదె పొడిచి చనిపోయారు. అమ్మమ్మ, తాతయ్యల వద్దే లోకజ్ఞానం నేర్చుకున్నా. తాతతో కలిసి పొలం పనులకు వెళ్లేవాడిని. వ్యవసాయం మన సంస్కృతి, సంప్రదాయం అని తెలిసేలా పిల్లలను తీర్చిదిద్దాలి' అని అన్నారు.



## బంగ్లాదేశ్‌లో హిందువులను రక్షించండి

### ఎక్స్ వేదికగా సినీ నటి ప్రీతి జింటా ఆవేదన

**న్యూఢిల్లీ,ఆగస్టు10(పీపుల్స్ మోటివేషన్) :**

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, దేశం విడిచిపెట్టి వెళ్లిపోయినా ఆందోళనలు ఆగడం లేదు. మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బంగ్లాలో అల్లర్లపై నటి ప్రీతి జింటా ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి మైనారిటీలపై జరుగుతున్న దాడిని చూసి గుండె పగిలిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. జనాన్ని చంపుతున్నారు. మహిళలపై అకృత్యాలకు తెగబడుతున్నారు. ఆలయాలపై దాడులు చేస్తున్నారు. ఈ హింస ఆగేలా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నా. దేశ ప్రజలను కాపాడుతుందని అనుకుంటున్నా. కష్టాల్లో ఉన్నవారి కోసం ప్రార్థిస్తున్నా' అని ప్రీతి జింటా ట్వీట్ చేశారు. దీనికి సేవ్‌బంగ్లాదేశీహిందూస్ అనే హ్యాష్ ట్యాగ్‌ను జత చేశారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు తమదైనశైలిలో స్పందిస్తున్నారు.

## దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు

### చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు

### అవగాహనా వాకథాన్‌లో హోంమంత్రి అనిత

**విజయవాడ,ఆగస్టు10(పీపుల్స్ మోటివేషన్):**

దేశంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, చదువుకున్న వారు సైతం మోసపోతున్నారని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. 4 నెలల్లోనే దేశవ్యాప్తంగా రూ.1730 కోట్ల విలువైన సైబర్ నేరాలు జరిగాయని అనిత తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం విజయవాడలో వాకథాన్ నిర్వహించారు. 16 రకాల సైబర్ మోసాలపై అవగాహన, ఫిర్యాదుల కోసం రూపొందించిన యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో 24 శాతం వరకు సైబర్ నేరాలు పెరిగాయని పేర్కొన్నారు. నిత్య జీవితంలో వినియోగించే అనేక యాప్‌ల ద్వారా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. అనేక సామాజిక మాధ్యమాలు, యాప్‌లకు పౌరులు అందిస్తున్న వ్యక్తిగత సమాచారమే ఈ మోసాలకు కారణమవుతోందన్నారు. లోన్‌యాప్‌లు, హనీట్రాప్, ఇతర యాప్‌ల ఊబిలో పడి పలువురు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని చెప్పారు. ఈ నేరాల నియంత్రణకు రాష్ట్రస్థాయిలో సైబర్ సమన్వయ బృందం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాలోనూ సైబర్ సెల్ చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. రోజుకు 5 నుంచి 6 సైబర్ నేరాల ఫిర్యాదులు అందుతున్నాయని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. విద్యార్థులు, వైద్యులు, ఐఏఎస్‌లు.. ఇలా చాలా మంది మోసపోతున్నారని తెలిపారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. జాతీయ స్థాయిలో సైబర్ క్రైమ్ పోర్టల్.. మోసగాళ్ల ఆర్థిక లావాదేవీలను నిలిపివేస్తుందని చెప్పారు. 1930 పోర్టల్‌కు 98 బ్యాంకులతో అనుసంధానం ఉందని వివరించారు. సైబర్ మోసాల అవగాహన మహాయజ్ఞాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని సీపీ కోరారు.






## 17 నెలల తరవాత టీ తాగుతున్నా

### భార్యతో కలిసి టీ తాగుతున్న ఫోటో విడుదల

### రాజ్‌ఘాట్‌లో మహాత్ముడికి నివాళి

### హనుమాన్ దేవాలయంలో పూజలు

### ఆప్ నేత మనీష్ సిసోడియా దినచర్య ప్రారంభం

5

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**ఉద్యోగం పొందిన యువతకు జాయినింగ్ లెటర్లు**

**విజయవాడ,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్) :**

సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగం పొందిన యువతకు జాయినింగ్ లెటర్లను ఎమ్మెల్యే సుజనా చౌదరి అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... పశ్చిమ నియోజకవర్గంలో జాబ్‌మేళా పెడితే ఏడు వేల మంది వచ్చారని వివరించారు. 41 కంపెనీలు ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేసి ఎంపిక చేసుకున్నారని అన్నారు. ఈసారి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి ఇలాంటి ఇంటర్వ్యూలకు పంపుతామని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా పెడతామని సుజనా చౌదరి ప్రకటించారు. కేంద్రం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఇంతమంది నిరుద్యోగ యువత వచ్చారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుందని చెప్పారు. గత ఐదేళ్లల్లో దశ దిశ లేని పాలన వల్ల యువత జీవితాలు నాశనం అయ్యాయని ధ్వజమెత్తారు. విజయవాడతో పాటు ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళా పెట్టేలా చూస్తామని స్పష్టంచేశారు. ఒక్క నియోజకవర్గంలో జాబ్ మేళా పెడితే నాలుగు జిల్లాల నుంచి యువత వచ్చారని సుజనా చౌదరి వెల్లడించారు. గత పాలకులు చేసిన పాపాల కారణంగా ఏపీలో ఉద్యోగ అవకాశాలు లేవని చెప్పారు. రెండు నెలల్లో అన్నీ సెట్ కావు.. సమయం పడుతుందని అన్నారు. చంద్రబాబు విజనరీపై ప్రజల్లో పెట్టుబడి దారుల్లో నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అందరికీ ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుతాయని సుజనా చౌదరి పేర్కొన్నారు.

# అనుమతి లేకుండా బయటకు వచ్చిన విద్యార్థులు

**ఆటో ఎక్కి ప్రమాదానికి గురై ..ఒకరు మృతి**

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

ఆశ్రమ పాఠశాల విద్యార్థులు.. చెప్పకుండా బయటకు వచ్చి ప్రమాదానికి గురయ్యారు. వారిలో ఒకరు మృతి చెందారు. కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎలాంటి అనుమతి లేకుండానే బయటకు వచ్చారు. ఇదే వారి పాలిట శాపంగా మారింది. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో ఓ విద్యార్థిని ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. ఈ ప్రమాదంలో మిగిలిన విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెంలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అనుమతి లేకుండా బయటకు వచ్చారు. నలుగురు విద్యార్థులు ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కారు. అయితే తునికి చెరువు దగ్గర ఆటో ప్రమాదానికి గురైంది. వేగంగా దూసుకొచ్చిన కార్.. విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ విద్యార్థిని మృతి చెందింది. కుంజాదీపక్ అనే ఎనిమిదో తరగతి విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. మృతి చెందిన విద్యార్థి దుమ్ముగూడెం మండలం బండారీ గూడెంగా తెలుస్తోంది. ఆటోలో మిగిలిన విద్యార్థులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే కారు డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వారిని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అల్లూరి జిల్లా ఎటపాక పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదం జరిగింది. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహిళల అభివృద్ధి కోసమే వక్ఫ్ బోర్డు చట్ట సవరణ

**చెన్నై,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

మహిళల అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిందని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు, సినీ నటి ఖుష్బూ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలు తరతరాల నుంచి మతం పేరుతో ఆచరిస్తున్న 'ముత్తలాక్' పేరుతో మహిళలను బానిసలుగా చూశారని, ఏ వర్గంలో అయినా మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ముత్తలాక్ చట్టాన్ని నిషేధించి, ముస్లిం మహిళలకు స్వేచ్ఛ కల్పించడంతో పాటు ఆస్తులపై సమాన హక్కు కూడా వర్తింపజేశారని తెలిపారు. ప్రస్తుతం పార్లమెంటులో గురువారం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు కూడా ముస్లిం మతపెద్దలతో చర్చించిన తర్వాతే తీసుకొచ్చారని, అయితే ఈ బిల్లును ప్రతిపక్షాలు రాజకీయంగా పరిగణిస్తూ వ్యతిరేకించడం సరికాదని ఖుష్బూ పేర్కొన్నారు.

# కుటుంబ కలహాలతో దంపతుల ఆత్మహత్య


**నెల్లూరు,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

కుటుంబ కలహాలతో దంపతులు మృతి చెందిన ఘటన నెల్లూరు జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. నగరంలోని 11వ డివిజన్ ఎన్‌టిఆర్ నగర్ రింగ్‌రోడ్డులో దంపతులు నాగరాజు (23), సురేఖ(21) నివశిస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం ఇరువురూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సమస్యలతో ఇరువురు ఘర్షణ పడ్డారు. మనస్తాపానికి గురైన సురేఖ.. భర్త లేని సమయంలో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న భర్త విజయ మహల్ గేటు వద్ద రైలు కిందపడి మరణించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ పంచాయతీలు,సర్పంచ్‌ల వ్యవస్థ బలోపేతం

## కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: పవన్ కళ్యాణ్

**అమరావతి,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**



గ్రామ పంచాయతీలు , సర్పంచ్‌ల వ్యవస్థ బలోపేతానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కీలకమైన గ్రామీణ వ్యవస్థకు జీవం పోయాలన్నదే తమ తపన అని డిప్యూటి సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఆర్థికంగా గ్రామ పంచాయతీలను పరిపుష్టంగా చేయాలనే సంకల్పంతోనే గ్రామ సభల నిర్వ హణ, జల్‌జీవన్‌మిషన్ నిధుల వ్యయంపై పల్స్ సర్వే, స్వాతంత్య, గణతంత్ర వేడుకల నిర్వహణకు పంచాయతీలకు నిధుల పెంపు నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు కోసం గ్రామ సభలను రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. జాతీయ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో ఏ పనులు చేయాలి? దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి? ఎలాంటి పనులకు ఆమోదం తెలపాలి? అనే విషయాలనే గ్రామసభల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. ఉపాధి నిధులతో కొత్తకళ తీసుకురావడం, ఆయా గ్రామాల్లో ఉన్న సౌకర్యాల కల్పన, మౌలిక వసతుల పెంపు వంటి విషయాను గ్రామసభల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటారని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. గ్రామసభల్లో ఆయా గ్రామాలకు ఏయే పనులు అవసరమో గుర్తించి వాటిని వెంటనే ఉపాధి పథకంలో చేపట్టేలా చొరవ తీసుకుంటామన్నారు. జల్‌జీవన్‌మిషన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందనిగత ఐదేళ్లలో జల్‌జీవన్‌మిషన్ పథకంలో రూ. 4వేలకోట్లు ఖర్చు పెట్టినట్లు అధికారులు చెబుతున్నారని, అయితే వాటి ప్రతిఫలాలు మాత్రం క్షేత్రస్థాయిలో అందినట్లు దాఖలాల్లేవన్నారు. జల్‌జీవన్‌మిషన్ పనులపై వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు జరిగిన పనులు ,ఖర్చుచేసిన నిధులపై వివరాలు తెలుసుకునేందుకు పల్స్ సర్వే పేరుతో ఓ సర్వేనిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు డిప్యూటీ సిఎం పేర్కొన్నారు. రాష్ట్ర మంతా జరిగే ఈ సర్వేలో వెలుగుచూసేఅంశాలను ప్రజల ముందు పెట్టి ,జల్‌జీవన్‌మిషన్ నిధులను ,పథకాన్ని సమర్ధంగా ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. గ్రామ సర్పంచ్‌ల ఆత్మగౌరవం తగ్గకుండా చూస్తామని, దేశం కోసంపనిచేస్తున్న సైనికులు, పారిశుద్ధ్యకార్మికులు సత్కరించుకునేలా కార్యక్రమాలను నిర్వహించాలనిసర్పంచ్‌లను కోరుతున్నట్లు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను డిస్కమ్‌లకు తీసుకోవడంతో పంచాయతీల ఆర్థిక పరిపుష్టి కోల్పోయాయన్నారు.కనీసం బ్లీచింగ్ పౌడర్‌కొనడానికి కూడా డబ్బులులేవని సర్పంచ్‌లు పలుమార్లు తమ వద్ద ఆవేధన వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచి గ్రామీణప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని తమ కూటమి ప్రభుత్వం బలంగా భావిస్తోందని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

# సూపర్-6 పథకాల అమలు ఎప్పుడో ప్రభుత్వానికి తులసిరెడ్డి ప్రశ్న

**ఒంగోలు,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

సూపర్-6 పథకాలను ఎప్పటి నుండి అమలు చేస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన ప్రకాశం జిల్లా పొదిరిలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈసారి ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి రావడానికి సూపర్-6 పథకాలు ప్రధాన కారణమన్నారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలు కావచ్చినా ఈ పథకాలలో సామాజిక పింఛను పథకం మాత్రమే అమలైందని, మిగతా ఐదు పథకాలూ అమలు కాలేదని తెలిపారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి ప్రభుత్వం పదేపదే మాట తప్పుతోందని విమర్శించారు. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికీ అని మ్యానిఫెస్టోలో చెప్పారని, గత నెల తొమ్మిదిన విడుదల చేసిన జిఒ 29లో విద్యార్థికి బదులు తల్లి అని పేర్కొందని తెలిపారు. దీనిపై విమర్శలు రాగానే పొరపాటు జరిగిందని, ప్రతి విద్యార్థికీ ఇస్తామని ప్రభుత్వం వివరణ ఇచ్చిందని అన్నారు. ఇప్పుడేమో వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేస్తామని చెప్పడం మోసగించడమేనని విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుండే అమలు చేయాలని, మిగతా పథకాలను ఎప్పటి నుండి అమలు చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు షేక్ సైదా పాల్గొన్నారు.

# మల్లారెడ్డి కాలేజీలో విద్యార్థుల ఆందోళన

**విద్యార్థి మృతికి పరిహారం కోసం డిమాండ్**

**హైదరాబాద్,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్) :**

మైసమ్మగూడలోని మల్లారెడ్డి అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాలలో

గుండెపోటుతో మృతి చెందిన బీటెక్ ఫస్టియర్ విద్యార్థికి న్యాయం చేయాలని, కళాశాలలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. వందలాది మంది విద్యార్థులు కళాశాల ఎదుట ఆందోళన దిగారు. మాజీ మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. సోఫాకు నిప్పంటించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దాదాపు మూడు నుంచి నాలుగు గంటల వరకు కళాశాల ముందు ఆందోళన చేపట్టారు. విద్యార్థుల ఆందోళనకు ఏబీవీపీ, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలు మద్దతు తెలపడంతో ఆందోళన తారా స్థాయికి చేరింది. మల్లారెడ్డికి వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. పోలీసులు జోక్యం చేసుకున్నప్ప టికీ విద్యార్థులు ఎక్కడ తగ్గలేదు. చివరకు మల్లారెడ్డి కొడుకు మహేందర్ రెడ్డి, కోడలు ప్రీతిరెడ్డి దిగివచ్చి పరిస్థితిని శాంతింప చేశారు. విద్యార్థుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని, గుండెపోటుతో మృతి చెందిన అరుణ్ కుమార్ అనే విద్యార్థికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో చివరకు విద్యార్థులు శాంతి ఇచ్చారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో మొదటి సంవత్సరం చదువుతున్న అరుణ్‌కుమార్ అనే విద్యార్థి తరగతి గదిలో ఉండగా గుండెపోటుతో మృతి చెందాడు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమంటూ విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఆరోపణలు చేస్తున్నారు. సకాలంలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయకపోవడం వల్ల విద్యార్థి మృతి చెందాడని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. అంబులెన్స్ ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలంటూ ఆందోళన చేపట్టారు. విద్యార్థుల డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని, ముఖ్యంగా అన్ని క్యాంపస్లకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామని మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ ప్రీతి రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు హెల్త్ చెకప్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు తగ్గిన వరద

**పదిగేట్లు మాత్రమే ఎత్తి నీటి విడుదల**

**శ్రీశైలం,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్) :**

కృష్ణ ఎగువ పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం తగ్గు ముఖం పట్టింది. శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి ఎగువ జూరాల నుండి 1,84,786 క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా 17,916 క్యూసెక్కుల నీటితో కలిపి 2,02,702 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి చేరుతున్నాయి. శ్రీశైలం పది గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువ నాగార్జునసాగర్‌కు 2,69,280 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం నీటి మట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 882.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిలకుగాను ప్రస్తుతం 201.588 టిఎంసిలుగా నమోదయింది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి హంద్రీనీవా సుజల స్రవంతికి (ముచ్చుమర్రి)కి 1203 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 25,000 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1020 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎడమ గట్టు భూగర్భజల విద్యుత్తు కేంద్రంలో 37,540 క్యూసెక్కుల నీటితో 16.649 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నారు. 29,888 క్యూసెక్కుల నీటితో 15.215 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేస్తూ దిగువ సాగర్‌కు 67,428 క్యూసెక్కులు, పది గేట్లతో కలుపుకొని 2,36,708 క్యూసెక్కులన్నిటిని విడుదల చేస్తున్నారు.

# ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృత్యువాత

**ఒంగోలు,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్) :**

ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా పామూరు పట్టణం డివిపాలెం వద్ద శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు..డివి పాలెం నుంచి వెంకటాపురం వెళ్లే కాలిబాట వద్ద హైవే రోడ్డు కోసం మట్టి గుంతలు తీశారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీళ్లు చేరాయి. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పసుపులేటి చరణ్ (17), పసుపులేటి గౌతమ్ (18) ఈ గుంతల్లో ఈత ఆడేందుకు వెళ్లారు. లోతు తెలియకపోవడంతో ఇద్దరూ చిక్కుకుపోయారు. బయటకు రాలేక, ఊపిరాడక మరణించారు. ఘటనాస్థలాన్ని సిఐ శ్రీరాంనాయక్, ఎస్సై సైదుబాబు పరిశీలించారు. గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం కనిగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# కబ్జాలపై హైడ్రా కొరడా

**అక్రమ నిర్మాణాల కూల్చివేత**

**హైదరాబాద్,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్) :**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. శివరాంపల్లిలో కబ్జారాయుళ్లు చెరువును కబ్జా చేశారు. చెరవును కాస్తా ఎ÷-లాట్లుగా మార్చి ఏకంగా కబ్జారాయుళ్లు నిర్మాణాలు చేపట్టారు. హైడ్రా ఆద్వర్యంలో కూల్చివేతల పర్వం కొనసాగుతుంది. చెరువు కబ్జాపై ముఖ్యమంత్రి రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో శనివారం తెల్లవారుజామున నుండి కూల్చివేతలు ప్రారంభమయ్యాయి. భారీ బందోబస్తు నడుమ కూల్చివేతలను హైడ్రా అధికారులు చేపట్టారు. శివరాంపల్లి చెరువు సమీపంలో ఎవ్వరినీ రానివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు.

తెలుగు దినపత్రిక


# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆదివారం । ఆగస్టు । 11 । 2024




# కుంకనూరు గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన విద్య కమిటీ చైర్మన్లు



**దేవనకొండ, ఆగస్టు 10(పీపుల్స్ మోటివేషన్):-**

కుంకనూరు గ్రామంలోని విద్యా కమిటీ చైర్మన్ లను గ్రామ సర్పంచ్ మరియు స్కూళ్లకు సంబంధించిన హెడ్మాస్టర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. కుంకనూరు గ్రామంలో రెండు స్కూల్లు ఉన్నాయి ఒకటి ఎలిమెంటరీ ఎం యూపీ స్కూల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మరియు రెండవది హై స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లు ఉన్నాయి ఈ రెండు స్కూళ్లలో ఈరోజు విద్య కమిటీ చైర్మన్ లను రెండు స్కూళ్లకు ఎన్నుకోవడం జరిగినది మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎలిమెంటరీ స్కూళ్లకు విద్య కమిటీ చైర్మన్గా వి వెంకటేశ్ ని వైస్ చైర్మన్ గా ఎం సునీతని ఎన్నుకోవడం జరిగినది అదేవిధంగా హైస్కూల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు హై స్కూల్ చైర్మన్గా బి తిమ్మప్ప, వైస్ చైర్మన్ గా ఎం.రంగమునమ్మ ని ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలోని చైర్మన్లు వైస్ చైర్మన్లు మాట్లాడుతూ పిల్లలకు విద్యారంగంలో బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దుతామని విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కారం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు పాఠశాల హెడ్మాస్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాటికి జాగా కరువు (అమీనాబాద్ గ్రామం)





**రోడ్డు ప్రక్కనే ఖననాలు...**
**ఆందోళనలో ప్రయాణికులు**
**అంత్యక్రియలు అనంతరం వారి వాడిన వస్తువులు**
**రోడ్డు ప్రక్కనే దర్శనమిస్తాయి.**
**అమీనాబాద్ స్మశాన వాటిక..**
**చుట్టుపక్కల గ్రామాలు ఇక్కడే**
**ఇప్పటికైనా ప్రభుత్వం రుద్రభూమికి చర్యలు**
**తీసుకోవాలి.**

**యు కొత్తపల్లి/పిఠాపురం, ఆగష్టు 10 (పీపుల్స్ మోటివేషన్):-**

మనిషి చచ్చిన కష్టాలే ఎదురవుతున్నాయి మృతదేహాన్ని పూడ్చి పెట్టేందుకు మరియు దహనం చేయడానికి ఆరడుగుల స్థలం దొరకని పరిస్థితి ఏర్పడింది వివరాల్లోకి వెళితే యు కొత్తపల్లి మండలం అమీనాబాద్ గ్రామ శివారులో రోడ్డు ప్రక్కనే ఖననాలు చేస్తుంటారు ఇదే స్థలంలో ఉప్పాడ మాయ పట్నం అమీనాబాద్ చుట్టుప్రక్కల ఉన్న గ్రామ ప్రజలు ఇక్కడే దహన సంస్కారాలు రోడ్డుమీద చేయడంతో ప్రతిరోజు ఇదే రహదారిపై కొన్ని వందల వాహనాలు ప్రయాణం చేస్తుంటారు దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎన్నోసార్లు ఈ స్మశానం కోసం పత్రికలలో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు చర్యలు శూన్యం. రుద్రభూమికి స్థలం లేక రోడ్ కి 5 అడుగుల దూరంలో మృతదేహాలను మరియు ఖననం చేస్తూ వుంటారు బీచ్ రోడ్డు నుండి ప్రతిరోజు కొన్ని వందల వాహనాలు వెళుతూ ఉంటాయి రోడ్డు పక్కనే ఖననం చేయడంతో వాహనదారులు భయాందోళనకు గురి అవుతున్నారు ఖననం చేసేందుకు కాసింత జాగ లభించక స్మశాన వాటికలకు స్థలం లేకపోవడంతో జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీంతో వీధి లేని పరిస్థితుల్లో పొలం గట్లపైన లేదంటే సమాధుల పైన మృతదేహాలను పూడ్చి పెడుతున్నారు ఆఖరి మజిలీకి ఆరడుగుల స్థలం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మనిషి బ్రతుకున్నప్పుడు నీది నాది అని అన్నప్పటికీ పోయిన తర్వాత కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోతున్నారు ఖననం చేసేందుకైనా ఆరడుగుల స్థలాన్ని సైతం ఇవ్వలేకపోతున్నారు పుట్టినప్పటి నుండి చనిపోయినంత వరకు నిత్యం అనేక సమస్యలతో సతమత మయ్యే మనిషికి చనిపోయాక కూడా ఇక్కట్లు తప్పడం లేదు శవాలను ఖననం చేయడానికి గుంత తవ్వితే అందులో గతంలో ఖననం చేసినవారు అస్తికలు బయట వస్తున్నాయి మరోమార్గం లేక అస్తికలను తొలగించి తిరిగి ఆ స్థలం లోనే మృతదేహాలను ఖననం చేస్తున్నారు స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కొన్ని స్థలాలు భూ కబ్జాదారులు దాసోహం చేసుకున్నారు. ఖననం చేసిన అస్థిపంజరాలు పైకి కనపడేవి అప్పట్లో బీచ్ రోడ్ వెళ్లాలంటే భయం భయంగా వెళ్లేవారు కాలక్రమేనా రోడ్ మార్చారు అయినప్పటికీ రోడ్డు పక్కనే అంత్యక్రియలు వల్ల వాసన రావడం వంటివి తట్టుకోలేక పోతున్నామని వాహనదారులు వాపోతున్నారు ప్రతిరోజు నుండి కాకినాడ తుని వరకు కొన్ని వందల వాహనదారులు వెళ్తూ ఉంటారు ఒకసారి మానవతా దృక్పథంతో ఆలోచించండి ఆఖరి క్షణాల్లో అంతిమ సంస్కారాలు ప్రశాంతంగా జరగాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు ఎవరి జీవితం శాశ్వతం కాదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గ్రామాలకు సరేనా సౌకర్యంతో ఆఖరి మజిలీ కు అన్ని వసతులతో కూడిన స్థలం కేటాయించాలని గ్రామస్తులు మరియు వాహనదారులు కోరుతున్నారు.

# ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టులు నిరసన దీక్ష

**దీక్షకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంఘీభావం**

**జగిత్యాల,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం నిరసన దీక్షలో పాల్గొనడం బాధాకరమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని 8వ రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా బాధ్యతలు నిర్వహిస్తుందన్నారు. అనేక విషయాలపై అవగాహన కలిగి సమాజాన్ని మేల్కొలిపే స్థానంలో జర్నలిస్టులు ఉన్నారన్నారు. వారికి ఉండే అనేక ఇబ్బందులను, ఆర్థిక పరిస్థితులను అధిగమించి జర్నలిస్టులుగా కొనసాగుతున్నారన్నారు. వారికి ప్రభుత్వం ఇండ్ల పట్టాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి తాను మంత్రిగా ఉన్న సమయంలో ధరూర్ క్యాంప్‌లో ప్రతి జర్నలిస్టుకి రెండు గంటల స్థలాన్ని కేటాయించాలని భావించి గతంలో ప్రతిపాదనలు పెట్టామన్నారు. కలెక్టర్‌తో మాట్లాడామని.. కేటీఆర్ సైతం కలెక్టర్‌తో మాట్లాడారని తెలిపారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలనుకుంటే పెద్ద అడ్డం కాదన్నారు. వారు ఎవరికీ శత్రువులు కాదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుగా లేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా ఉండకపోవచ్చన్నారు. కలెక్టర్ ఈ విషయంలో దృష్టి సారించి ఓ నిర్ణయం తీసుకోవాలని కోరారు. మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, హరి చరణ్ రావ్, లోక బాపురెడ్డి, గోస్కుల జలేందర్, గాదె మాధవరావు సైతం దీక్షకు మద్దతు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుకు నిరసన






తెలుగు రాష్ట్రాల మాల మహానాడు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా...

**ప్రొద్దుటూరు, ఆగస్టు 10 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను నిరసిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల జెఏసి నాయకులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమంజసంగా లేదని, ఈ తీర్పును నిరసిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలన్న నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల ఆంధ్ర ప్రదేశ్ జెసి చైర్మన్ గొర్ల అరుణ్ కుమార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు గోదా జాన్ పాల్ ,తెలంగాణ మాల సంఘ జైశ్రీ చైర్మన్ చెరుకు రామచంద్రన్,మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ,తెలంగాణ అధ్యక్షుడు పెల్లి సుధాకర్, ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమకుమారి పిల్లి మేరీ, రాయలసీమ ఇంచార్జ్ సునీత మిట్టా, కడప జిల్లా అధ్యక్షుడు పందిటి రవి ప్రకాష్ ,గోపాల్ ,సుబ్బన్న ,వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐకు శుభాకాంక్షలు తెలియజేసిన యువకులు

**- శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని వినతి**



**నంద్యాల, ఆగష్టు 10 (పీపుల్స్ మోటివేషన్):**

నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సిఐగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్ రెడ్డిని శనివారం స్థానిక యువకులు బి. వి. మనోహర్, క్రిష్ణ కలిశారు. పూల బుకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని విన్నవించారు. ఇందుకు స్పందించిన సీఐ మాట్లాడుతూ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, సమస్యలు ఉన్న వారు నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మధ్యవర్తులు ఆశ్రయించి మోసపోవద్దని, అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తామని సిఐ తెలిపారు.

# యూ ట్యూబ్ మాజీ సిఇవో సుసాన్ మృతి

**రెండేళ్లుగా క్యాన్సర్ పోరాడి మృత్యువాత**
**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సుందర్ పిచాయ్**

**క్యాలిఫోర్నియా,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్) :**

యూట్యూబ్ మాజీ సీఈవో సుసాన్ వోజ్‌కికీ కన్నుమూశారు. ప్రస్తుతం ఆమె వయసు 56 ఏళ్లు. సుసాన్ మరణవార్తను ఆమె భర్త డెన్నిస్ ట్రోపర్ సోషల్ మీడియా ద్వారా ధృవీకరించారు. ఈ మేరకు భావోద్వేగ పోస్ట్ పెట్టారు. రెండేళ్లుగా ఊపిరితిత్తుల క్యాన్సర్ తో పోరాడుతున్నట్లు చెప్పారు. ఇవాళ కుటుంబాన్ని వదిలేసి తిరిగిరాని లోకానికి వెళ్లిపోయిందంటూ భావోద్వేగానికి గురయ్యారు. యూఎస్‌కు చెందిన సుసాన్ 2014 నుండి 2023 వరకు యూట్యూబ్ సీఈవోగా పనిచేసిన విషయం తెలిసిందే. అంతకు ముందు ఆమె గూగుల్‌లో పనిచేశారు. ఈ నేపథ్యంలో సుసాన్ మృతిపై గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలు క్యాన్సర్‌తో పోరాడిన తన స్నేహితురాలు మరణించడం నమ్మశక్యంగా లేదని పేర్కొన్నారు. తను ఓ అద్భుతమైన వ్యక్తి అని, ఆమె లేని ప్రపంచాన్ని ఊహించడం కష్టమన్నారు. కాగా, గూగుల్‌లో సుసాన్ కీలక వ్యక్తిగా వ్యవహరించారు. ఇంటర్నెట్‌ను రూపొందించడంలో ముఖ్యపాత్ర పోషించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఆర్టీసీలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది..




**4 నూతన ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన మంత్రి టి.జి భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**
**అభివృద్ధికి మారుపేరు సీఎం చంద్రబాబు నాయుడు.. మంత్రి టి.జి భరత్**

**కర్నూలు, ఆగస్టు 10 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలోని సమస్యలను అంచలవారిగా ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు-1 డిపో గ్యారేజీలో 4 కొత్త బస్సులను పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డితో కలిసి రాష్ట్ర మంత్రి టి.జి.భరత్ జెండా ఊపి ప్రారంభించి అనంతరం బస్సు నడిపారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు అంటేనే అభివృద్ధి అన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం తప్ప ఏమీ చేయలేదన్నారు. తమ ఎన్డీయే ప్రభుత్వం ఆర్టీసీలోని సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నుండి కర్నూలు, ఎమ్మిగనూరు నుండి హైదరాబాద్, ఆదోని నుండి కర్నూలు, కర్నూలు నుండి శ్రీశైలంకు 4 బస్సులను, గత నెలలో ఆరు బస్సులను మొత్తం 10 బస్సులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లా ప్రజల సౌకర్యార్థం రద్దీ ఎక్కువ ఉండే ప్రాంతాల్లో బస్సుల సంఖ్యను పెంచుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని మంత్రి అన్నారు. రద్దీని దృష్టిలో పెట్టుకొని ముందుగా అన్ని రూట్లలో బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు చెప్పారు. కర్నూలు బస్టాండ్‌లో ప్రజల సౌకర్యాలను ఇంకా అభివృద్ధి పరిచేలా చర్యలు చేపడతామని మంత్రి అన్నారు. పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాలోని ఆర్టీసీని ప్రణాళిక బద్ధంగా అంచలవారిగా అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం గత నెలలో 6 బస్సులను ఇప్పుడు 4 బస్సులను మొత్తం పది బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆర్టీసీకి మంచి రోజులు వచ్చాయని ఇకనుంచి ఆర్టీసీని ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు,కర్నూలు-1 డిపో మేనేజర్ సుధారాణి, కర్నూలు-2 డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద బండా ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఎన్ఎండి ఫిరోజ్ అధ్యక్షతన సమీక్ష సమావేశం




**నంద్యాల, ఆగస్టు 10 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలను సిద్ధం చేసి ఎన్ఎండి ఫిరోజ్ కి వివరాలు తెలియజేసిన ప్రభుత్వ అధికారులు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. "మన ఊరు - మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా ఇటీవల 42వ వార్డు పర్యటించి ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను నేరుగా విని వాటి పరిష్కారం కోసం అధికారులకు తెలిపారు. ఎన్ఎండి ఫిరోజ్ సమీక్షా సమావేశం నిర్వహించడంతో సంబంధిత అధికారులు పనులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసి ఆయనకు తెలుపడంతో త్వరలో పనులు ప్రారంభించి 42వ వార్డు అభివృద్ధి చేస్తామని ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు.

# రచ్చకెక్కిన ఎమ్మెల్సీ దువ్వాడ ఫ్యామిలీ

**భర్త ఇంటిముందు భార్యాపిల్లల ఆందోళన**
**తన భార్య వాణి తీరుపై మండిపడ్డ శ్రీనివాస్**

**శ్రీకాకుళం,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్‌లో ఓ ఎమ్మెల్సీ కుటుంబ వ్యవహారం ఇప్పుడు రచ్చ చేస్తోంది. వ్యక్తిగత వివాదాలు కాస్తా రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అక్రమ సంబంధాలు, ఫ్యామిటీ గొడవలు రచ్చకెక్కాయి. ఇంటిముందు భార్యా పిల్లల ధర్నా, ఆందోళనతో వార్త ఒక్కసారిగా దుమారం రేపింది. ఇంట్లో ప్రియురాలు.. ఆ పక్కింట్లో ఇల్లాలు అన్నట్లుగా దువ్వాడ వ్యవహారం దుమారం రేపింది. ఈ విషయంపైనే శ్రీనివాస్ ఇంటి ముందు ఆయన భార్య, కుమార్తెల నిరసన వ్యక్తం చేస్తున్నారు. భార్య, కూతుళ్లని చూసి ఇంటి గేటు వేసుకుని లోపలే ఉన్న దువ్వాడ శ్రీనివాస్‌ను ఆయన కుటుంబ సభ్యులు నిలదీశారు. తన భర్త వివాహేతర సంబంధం కారణంగా పరువు పోతోందని భార్య వాణి ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు.. ఒక మహిళ కారణంగా తమ తండ్రి తమకు దూరంగా ఉంటున్నారని ఆయన కూతురు హైందవి ఆవేదన వ్యక్తం చేస్తోంది. అయితే, ఈ వివాదానికి కారణమైన మాధవి.. దువ్వాడ వాణిపై తీవ్ర ఆరోపణలు చేయగా.. వాణి తిరగి ఎదురు సమాధానం ఇచ్చింది. కుటుంబాలను కూల్చే బాపతు మాధవి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇతరుల జీవితాతల్లో ప్రవేశించి.. కుటుంబాలను నాశనం చేయడమే మాధురి పని అని విమర్శించారు. తమ జీవితంలోకి రాకముందు.. అనేక మంది జీవితాలను ఇలాగే నాశనం చేసిందని వాణి ఆరోపించారు. శ్రీనివాస్, మాధురి తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అబద్దాల మీద అబద్దాలు చెబుతున్నారని వాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే దువ్వాడ వాణి తనను ట్రాప్ చేసి.. తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుందని మాధురి ఆరోపించింది. శ్రీనివాస్‌తో స్నేహంగా ఉండేదానని చెప్పుకొచ్చింది. ఎమ్మెల్యే టికెట్ కోసం దువ్వాడ వాణి తను బ్యాడ్ చేసిందని మాధురి ఆరోపించింది. అవిడ చెబుతున్నవన్నీ అబద్దాలేనని అన్నారు. తమ మధ్య ఇల్లీగర్ రిలేషన్ లేదని చెబుతోంది. మరోవైపు భార్య వాణితీరును దువ్వాడ శ్రీనివసా÷- వ్యతిరేకిస్తున్నారు. ఏ రంగంలో తాను ఎదిగినా అందులో దాన్ని లాక్కునే దువ్వాడ వాణికి తనపై మొదటి నుంచి ద్వేషం ఉందని తీవ్ర విమర్శలు చెప్పుకున్నారు. తన భార్య అని ఎక్కడా చెప్పని దువ్వాడ శ్రీనివాస్ తన భార్యగా ఆమె చెప్పుకుంటోందని అంటూ విమర్శలు చేస్తూ వచ్చారు. తన భార్యగా చెప్పుకొనే వాణి అంటూ ఎదురుదాడి ప్రారంభించారు. పాతికేళ్లుగా రాజకీయాల్లో ఉన్న తాను ఎప్పుడూ అక్రమాలు చేయలేదని ప్రజల కోసమే పని చేశాను అన్నారు. ఓడినా గెలిచినా తనకు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని వివరించారు. ఎన్నికల ముందు నుంచి మొదలైన తన కుటుంబ వివాదం ఇప్పుడు మరింత రచ్చకెక్కిందన్నారు. తానేమీ స్థితిమంతుడిని కానని... ప్రజలకు ఎంతోకొంత సాయం చేయాలని రాజకీయాల్లోకి వచ్చాన్నారు. రాజకీయాలను కుటుంబాన్ని ఏనాడు నిర్లక్ష్యం చేయలేదన్నారు. భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలను అల్లారు ముద్దుగా పెంచానన్నారు. వారికి వైద్యవిద్యను అందించాని వివరించారు. పెళ్ళైన మొదటి నుంచే తనపై వాణి అసూయ ద్వేషం పెంచుకున్నారని శ్రీనివాస్ అన్నారు. రాజకీయాలనే కాదు, లాభాల్లో ఉన్న తన వ్యాపారాలను లాక్కునేందుకు కూడా ఆమె పేరు మీద రాయించేందుకు కూడా ఒత్తిడి చేశారని గుర్తు చేశారు. నిత్యం తనను ఎన్నో రకాలుగా వేధించారని ఆరోపించారు. తనపై లేనిపోని ఆరోపణలు చేసి కుమార్తెల మెదళ్లలో వాణి విషం నింపారని ఆరోపించారు ఇప్పుడు వాళ్లే తనపై తిరుగుబాటు చేసేలా చేసి ఘనత వాణిదేనన్నారు. 2019 ఎంపీ ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా ఫ్యామిలీని మరికొందరి ప్రోత్సహించి తన ఓటమికి వాణి కారణయ్యారని ఆరోపించారు దువ్వాడ. ఓ సందర్భంలో తనపై డంబెల్‌తో దాడికి యత్నించిందన్నారు. ఆ టైంలో తాను తప్పించుకో బోయే క్రమంలో కింద పడి కాలు విరిగిపోయిందన్నారు. ఆ ఎన్నికల్లో కాలికి కట్టుతోనే ప్రచారం చేశానన్నారు. టెక్కలి టికెట్ విషయంలో కూడా చాలా చర్చలు జరిగాయన్నారు శ్రీనివాస్. దువ్వాడ శ్రీనివాస్‌కు టికెట్ ఇస్తామని జగన్ చెప్పడంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని వాణి బెదిరించారని అన్నారు.

## వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలపై ఉచిత శిక్షణ

**కర్నూలు, ఆగస్టు 10 (పీపుల్స్ మోటివేషన్):-**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 12 అనగా సోమవారం నుంచి మూడు రోజులు పాటు జనరేట్ యువర్ బిజినెస్ పై కర్నూలు సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ నిర్వహించనున్నామని జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి దేవనకొండలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, మరియు ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా ఎదగడానికి కావలసినటువంటి మెళకువలు, వ్యాపారం చేసుకొనుటకు కావలసినటువంటి విధి విధానాలు అంశంపై, వ్యాపార అభివృద్ధిలో మార్కెటింగ్, కొనుగోలు, స్టాక్ నియంత్రణ, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపార ప్రణాళిక, ఉత్పాదక అంశాలపై అవగాహన కల్పిస్తామని మరియు శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ కుడా అందజేస్తామన్నారు. ఈ శిక్షణ తీసుకోవాలనుకుంటే కనీస వయస్సు 18 నుండి 45 సంవత్సరాల వయసు ఉండాలన్నారు. విద్యార్హత 8వ తరగతి ఆపై చదివినవారు కూడా అర్హులు.యువతి యువకులు ఏదైనా వ్యాపారం ప్రారంభించాలానే ఆసక్తి, ఆలోచన కలిగిన వారు అర్హులు అని తెలిపారు.ఇతర వివరాలకు ఈ నంబర్ ను 8500783459 సంప్రదించగలరు.

## ట్రాఫిక్ నిబంధనలను ప్రజలు పాటించాలి

**అతివేగం,అజాగ్రత్త రెండు ప్రమాదమే**
**ఎస్పై హరిప్రసాద్ రెడ్డి**
**చట్టాలను అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవు**
**మైనరు పిల్లలకు వెహికల్స్ ఇవ్వకూడదు తల్లిదండ్రులకు విజ్ఞప్తి**
**చట్టాలను గౌరవించి ఉన్నతంగా బ్రతుకుదాం**

**పెబ్బేరు, ఆగస్టు 10 (పీపుల్స్ మోటివేషన్): -**



పెబ్బేరు పట్టణ,మండల పోలీస్ వారి, విద్యావంతులకు, యువతకు, అన్ని పార్టీల నాయకులకు తెలియజేయునది ఏమనగా, గత కొంత కాలంగా మేము వివిధ రూపాలలో చెప్పినా కూడా ఎవ్వరూ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు, వారి ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారు, మైనర్ బాలలకు వాహనాలను ఇస్తున్నారు, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా వెళ్ళడం, రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలిపి సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గురి చేస్తున్నారు. కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి రొడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. కావున అందరికీ పోలీస్ వారి హెచ్చరిక లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్, అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వంటి నేరాలు ఎవరు చేసినా అటువంటి వారు చట్టాన్ని అతిక్రమించినట్లుగా భావించి కఠినమైన చర్యలు తీసుకోవడం, నెంబర్ ప్లేట్ లేని బండ్లను సీజ్ చేయడం జరుగుతుంది. కావున అందరికీ తెలియజేయునది, చట్టాలను గౌరవించి అందరూ వాటి పరిధిలో గౌరవంగా జీవించాలని కోరుకుంటు న్నాము.

## 50 గ్రాముల కాలిఫోర్నియం స్వాధీనం

**మార్కెట్లో రూ.850 కోట్ల విలువ**
**వెల్లడించిన పోలీసులు**

**పాట్నా,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

అత్యంత విలువైన రేడియో యాక్టివ్ పదార్థం కాలిఫోర్నియంను బిహార్ లోని గోపాల్ గంజ్ పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. దాదాపు 50 గ్రాముల బరువున్న ఈ పదార్థం విలువ అంతర్జాతీయ మార్కెట్లో రూ.850 కోట్లకు పైమాటే. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ స్వార్న్ ప్రభాత్ ధ్రువీకరించారు. నిందితులు ఈ పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్నారని పేర్కొన్నారు. మా జిల్లా నుంచి విలువైన రేడియో ధార్మిక పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్నట్లు ఓ టిప్ వచ్చింది. దీంతో మేం బృందాలు సిద్ధం చేశాం. డిస్టిక్ట్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను అప్రమత్తంగా ఉంచాం. స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, ఎస్టీఎఫ్ దళాలను రంగంలోకి దించాం. వీరిని ఉత్తరప్రదేశ్-బిహార్ సరిహద్దుల్లో మోహరించాం. ఈ సమయంలో మోటార్ సైకిల్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా.. నాలుగు మొబైల్ ఫోన్లతోపాటు 50 గ్రాముల కాలిఫోర్నియం కూడా బయట పడింది. అంతర్జాతీయ మార్కెట్లో దీని ధర గ్రాము రూ.17 కోట్లు అని ఎస్పీ ప్రభాత్ వెల్లడించారు. నిందితులను చోటే లాల్ ప్రసాద్, చందన్ గుప్తాగా గుర్తించారు. వీరు ఈ కాలిఫోర్నియంను విక్రయించేం దుకు కొన్ని నెలలుగా యత్నిస్తున్నట్లు చెప్పారు. దర్యాప్తును ముందుకు తీసుకెళ్లేందుకు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించామన్నారు. కాలిఫోర్నియంను పోర్టబుల్ మెటల్ డిటెక్టర్లలో వినియోగిస్తారు. వీటితో బంగారం, వెండి ఇతర విలువైన లోహాలను గుర్తించవచ్చు. దీంతోపాటు ఇంధన బావుల్లో నీరు, చమురు పొరలు గుర్తించేందుకు వాడతారు. ఇక విమానాల్లో లోహాల అరుగుదలను అంచనావేసేందుకు కూడా వినియోగించవచ్చు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆదివారం । ఆగస్టు । 11 । 2024

జనరల్ న్యూస్ 05


# 17 నెలల తరవాత టీ తాగుతున్నా

**భార్యతో కలిసి టీ తాగుతున్న ఫోటో విడుదల**
**రాజ్‌ఘాట్‌లో మహాత్ముడికి నివాళి**
**హనుమాన్ దేవాలయంలో పూజలు**
**ఆప్ నేత మనీష్ సిసోడియా దినచర్య ప్రారంభం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

ఆలస్యంగానైనా నిజాయితీ, సత్యమే గెలిచాయని ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా అన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టయ్యి 570 రోజులకుపైగా జైల్లో ఉన్న మనీశ్‌సిసోడియాకు బెయిల్ లభించడంతో.. శుక్రవారం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. శనివారం ఉదయాన్నే కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మనీశ్‌సిసోడియాతో పాటు పలువురు ఆప్ నేతలు కూడా ఉన్నారు. సిసోడియా మాట్లాడుతూ.. భజరంగ్ బలి ఆశీర్వాదంతోనే తాను జైలు నుంచి బయటకు వచ్చానని చెప్పారు. త్వరలో సీఎం కేజ్రీవాల్ కూడా భజరంగ్ ఆశీర్వాదంతో జైలు నుంచి విడుదలవుతారని అన్నారు. ఆ తర్వాత సిసోడియా సహా ఆప్ నేతలంతా మహాత్మాగాంధీ స్మారకమైన రాజ్‌ఘాట్‌కు వెళ్లి గాంధీజీకి నివాళులు అర్పించారు. ఆ తర్వాత ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిసోడియా మాట్లాడుతూ..ఆలస్యమైనా ఆఖరికి నిజాయితీ, సత్యమే గెలిచాయని వ్యాఖ్యానించారు. ఈ కష్టకాలం తనకు మానసికంగా మరింత బలాన్నిచ్చిందని సిసోడియా చెప్పారు. ఓ ఏడెనిమిది నెలల్లో తనకు న్యాయం జరుగుతుందని భావించానని, కానీ 17 నెలల కాలం పట్టిందని అన్నారు. ఆలస్యమైనా సత్యమే గెలువడం సంతోషకరమని చెప్పారు. ఈ కష్టకాలం తనకు మానసికంగా మరింత బలాన్నిచ్చిందని సిసోడియా చెప్పారు. బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై ప్రతిపక్ష కూటమి ఏకతాటిపైకి వచ్చి పోరాడాల్సిన అవసరం ఉందని సిసోడియా అన్నారు. ఇవాళ జైల్లో ఉన్నది ఆప్ కార్యకర్తలు, నేతలేగదా మనకెందుకు అనుకుంటే..రేపు మీ వంతు కూడా రావచ్చని వ్యాఖ్యానించారు. అందరం ఒక్కతాటిపైకి వచ్చి పోరాడితే నియంతృత్వం అంతమ వుతుందని, కేజ్రీవాల్ కేవలం 24 గంటల్లోనే జైలు నుంచి బయటికి వస్తాడని అన్నారు. ఇకపోతే మనీలాండ రింగ్‌తో ముడిపడిన దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా 17 నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఉదయం తొలిపోస్టు పెట్టారు. ఇంట్లో తన సతీమణితో కలిసి టీ తాగుతున్న చిత్రాన్ని షేర్ చేశారు. 17 నెలలకు లభించిన స్వేచ్ఛ తర్వాత ఉదయం ఇంట్లో టీ తాగుతున్నాను. భారతీయులందరికీ రాజ్యాంగం స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించింది. ప్రతిఒక్కరితో కలిసి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే హక్కును ఆ దేవుడు మనందరికీ ఇచ్చాడు‘ అని సిసోదియా పోస్టు పెట్టారు. మద్యం కుంభకోణం కేసులో గతేడాది ఫిబ్రవరి 26న సీబీఐ అధికారులు అప్పటి దిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాను అరెస్టు చేయగా, ఆ తర్వాత కొన్ని రోజులకు ఈడీ కూడా కస్టడీలోకి తీసుకుంది. అరెస్టయిన రెండు రోజుల తర్వాత ఉప ముఖ్యమంత్రి పదవికి సిసోదియా రాజీనామా చేశారు. అప్పటినుంచి గత 17 నెలలకు పైగా జైల్లోనే ఉన్నారు. ఆయన బెయిల్ అభ్యర్థనలు పలుమార్లు తిరస్కరణకు గురికావడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఏ నిందితుడినీ కాలపరిమితి లేకుండా జైలులో ఉంచలేరు. కేసు విచారణలో పురోగతి లేకపోయినా.. ఒక పరిమితి దాటిన తర్వాత ఆ వ్యక్తిని జైల్లో ఉంచడం సరికాదు. అలాకాదంటే ఆ వ్యక్తి హక్కులను హరించడమే అవుతుంది. బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవడం, ఉపశమనం పొందడం నిందితుల హక్కు’ అని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. మనీశ్ సిసోదియా సమాజంలో బలమైన సంబంధాలు ఉన్న వ్యక్తి అని, ఆయన విదేశాలకు పారిపోయే అవకాశమే లేదని అభిప్రాయపడింది. సిసోదియా బెయిల్ అభ్యర్థనలను తోసిపుచ్చుతూ మే 21న దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసింది. అలాగే కొన్ని షరతులు విధించింది. నిందితుడు తన పాస్‌పోర్ట్‌ను ట్రయల్‌కోర్టుకు అప్పగించాలని, సాక్షులను ప్రభావితం చేయకూడదని ఆదేశించింది. ప్రతి సోమవారం,గురువారం ఉదయం దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలని స్పష్టంచేసింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం వల్లే తాను బెయిల్‌పై రాగలిగానని తిహాడ్ జైలు నుంచి వెలుపలికి వచ్చిన సిసోదియా అన్నారు. ఇదే జైలులో ఉన్న దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా త్వరలోనే విడుదలవుతారనే ఆశాభావం వ్యక్తంచేశారు. దీనిపై భాజపా స్పందించింది. ఆప్ నేతల విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. బెయిల్ వచ్చిందని మరీ ఆనందపడొద్దని కౌంటర్ ఇచ్చింది. కోర్టు తీర్పులను భాజపా గౌరవిస్తుంది. కానీ, బెయిల్ వచ్చినంత మాత్రాన.. కేసు నుంచి విముక్తి లభించినట్లు కాదు. ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. దీనిపై దర్యాప్తు జరుగుతోందని వ్యాఖ్యానించింది.

# అంటువ్యాధులకు తోడు జ్వరాలు

**భయంతో ఆస్పత్రులకు పరుగు**

**విజయవాడ,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

వర్షాలు తగ్గి వరద నుంచి కోలుకుంటున్న ప్రజలకు అంటువ్యాధులు తప్పడం లేదు. దీనికితోడు ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల జ్వరాలతో బాధపడుతున్నారు. సామాన్య జ్వరాలా లేక డెంగ్యూ లాంటి జ్వారాలో అర్థం కాక హైరానా పడుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు జ్వరపీడితులు ఎక్కువయ్యారు. వైరల్ ఫీవర్‌తో పాటు కీళ్ల నొప్పులతో అస్పత్రులు చుట్టూ తిరుగుతున్నారు. నిన్నటి వరకు వర్షాలు, వరదలతో ఉక్కిరిబిక్కిరైన జనం ప్రస్తుతం వైరల్ జ్వరాలతో తల్లడిల్లుతున్నారు. గత కొద్దిరోజుల నుంచి అనేక గ్రామాల్లో దగ్గు, జలుబులు తీవ్రరూపం దాల్చడమే కాకుండా చాలా మంది జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు వైరల్ ఫీవర్‌లుగా అధికారికంగా పేర్కొంటున్నప్పటికీ లక్షణాలు మాత్రం మలేరియా, టైఫాయిడ్‌లను పోలినట్లుగానే ఉంటున్నాయి. జ్వరాలు జనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. జ్వరాల తీవ్రత పెరుగుతుండడంతో వైద్య,ఆరోగ్యశాఖ అప్రమత్తమై మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసింది. వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నప్పటికి పారిశుధ్య సమస్య కారణంగా వైరల్ జ్వరాలు విభృంభిస్తున్నాయంటున్నారు. వాతావరణం లో వేడితీవ్రత తగ్గకపోవడం అలాగే వర్షాల కారణంగా నీరు నిలిచి ఉంటున్నందున ఈగలు, దోమలు వృద్ధి చెందిన వైరల్ జ్వరాలతో పాటు డయేరియా లాంటి రోగాలు విస్తరిస్తున్నాయంటున్నారు. అలాగే జ్వరాలకు తోడుగా దగ్గు, జలుబు కూడా సాధారణ ప్రజానీకాన్ని సతమతం చేస్తోంది. కొన్ని రోజుల నుంచి ఓ వైపు జ్వరాలు, మరోవైపు డయేరియా, దగ్గు, జలుబు లాంటివి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుండడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు జ్వర బాధితులు క్యూ కడుతున్నారు. వైద్య,ఆరోగ్యశాఖ రక్త పరీక్షల నమూనా శిబిరాలను సైతం చేపట్టింది. చాలా ప్రైవేటు ఆసుపత్రులు జ్వర బాధితులతో కిటకిటలాడు తున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల ల్యాబోరేటరీల్లో మాత్రం టైఫాయిడ్, మలేరియాలు కూడా నిర్ధారణ అవుతున్నట్లు చెబుతున్నారు. వరద ప్రాంతంతో పాటు పలు గ్రామాల్లో దోమల మందులను పిచ్‌కారి చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లాంటి చర్యలను చేపడుతు న్నప్పటికి పారిశుధ్య సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. మురికి కాలువలతో పాటు గుంతల్లో నిలిచిపోయిన నీటికారణంగా ఈగలు, దోమలు తీవ్రంగా ప్రబలుతున్నాయంటున్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత లోపంతో కూడా జ్వరాలు తీవ్రంగా విస్తరించడానికి కారణమవున్నాయని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. మరో రెండు నెలల పాటు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోనట్లయితే ఈ జ్వరాలు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం లేకపోలేదంటున్నారు.

# ప్రాజెక్టులు నిండుకోవండతో ప్రభుత్వం అప్రమత్తం

**అన్నింటా జల విద్యుత్ ఉత్పత్తిని పెంచండి**
**అధికారులతో డిప్యూటి సిఎం భట్టి సమీక్ష**

**హైదరాబాద్,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**



జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ఠ విద్యుత్ ఉత్పత్తికి చీఫ్ ఇంజినీర్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున వీలైనంత ఎక్కువ ఉత్పత్తిపై థర్మల్, హైడల్ ప్రాజెక్టుల సీఈలు దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన థర్మల్, హైడల్ విద్యుత్ ఉత్పాదకతకు సంబంధించి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆ శాఖల సీఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిప్లాంట్‌లో కనీసం 17రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు నిబద్ధతతో పని చేయాలని స్పష్టం చేశారు. పనిలో నిర్లక్ష్యం, అలసత్వాకి తావు లేదని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అంటేనే ప్రజల కోసం నిరంతరం పనిచేసే శాఖ అని చెప్పుకొచ్చారు. 24/7 పని చేయాల్సిన అత్యవసర శాఖ అనే విషయాన్ని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు. విద్యుత్ ఉత్పత్తిలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి విక్రమార్క అధికారులకు చెప్పారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, తద్వారా ఏర్పడిన నష్టం గురించి అధికారులకు వివరించారు. ఇకపై నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని చెప్పారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదకతకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖలో పని చేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వినేందుకు, పరిష్కరించేందుకు తాను 24గంటలూ అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఒకవేళ తాను అందుబాటులో లేకుంటే సమస్యలను విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో జేఎమ్డీ శ్రీనివాస్, ఎనర్జీ ఓఎస్డీ సురేందర్ రెడ్డి, జెన్కో డైరెక్టర్లు, సీఈలు హాజరయ్యారు.

# బంగ్లాలో మరోమారు అల్లర్లు

**సుప్రీం జడ్జిలు లక్ష్యంగా నిరసనలు**
**తక్షణం జడ్జిలు రాజీనామా చేయాలంటూ ఆందోళన**

**ఢాకా,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా చేసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇతర న్యాయమూర్తులు దిగిపోవాలంటూ కోర్టు వద్ద నిరసనలు చేశారు. దాంతో ఆయన దిగొచ్చారు. తాను రాజీనామా చేస్తానని వెల్లడించారు. బంగ్లా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి.. ఇతర న్యాయమూర్తులతో సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, అలాగే ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఈ నిరసనలు ఒక్కసారిగా చెలరేగాయి. విద్యార్థులతో పాటు పలువురు నిరసనకారులు సుప్రీంకోర్టు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం అర్ధంతరంగా ఆగిపోయింది. అక్కడితో శాంతించని ఆందోళనకారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ గంటలో దిగిపోవాలంటూ డిమాండ్లు చేయగా.. ఆయన అందుకు అంగీకరించాల్సి వచ్చింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలిగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్‌ను సారథిగా నియమితులయ్యారు. జులై నుంచి దశలవారీగా జరుగుతోన్న ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వీటిన వెనక విదేశీ హస్తం ఉందంటూ కథనాలు వెలువడ్డాయి. మరో రెండు నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. అందుకు వేదిక బంగ్లాదేశ్. ఇప్పుడు అక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉండటంపై క్రికెట్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ప్లేయర్ల భద్రతపై తమకు హామీ ఇవ్వాలని ఆ దేశ ఆర్మీ చీఫ్‌కు బంగ్లా క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసింది. ఆర్మీ చీఫ్ వాకెర్ ఉజ్ జమాన్‌కు బీసీబీ లేఖ రాసినట్లు కథనాలు వచ్చాయి. అక్టోబరు 3వ తేదీ నుంచి 20 వరకు పోట్టి కప్ జరగనుంది. సెప్టెంబర్ చివరివారంలో వార్మప్ మ్యాచ్‌ల సందడి మొదలుకానుంది. బంగ్లాదేశ్‌లో పరిస్థితులపై ఐసీసీ కూడా నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఒకవేళ అక్కడ వీలుకాకపోతే.. భారత్‌తోపాటు యూఏఈ, శ్రీలంకను ఇతర ఛాయిస్‌గా ఐసీసీ భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

# మాల్దీవుల పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

**అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ**

**న్యూఢిల్లీ,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్) :**

మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరూ అనేక అంశాలపై చర్చలు జరిపారు. మూడు రోజులపర్యటనలో భాగంగా ఆగస్టు 11వరకు అక్కడే ఉండనున్న ఆయన.. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. చివరిసారిగా 2023 జనవరిలో జైశంకర్ అక్కడ పర్యటించిన విషయం తెలిసిందే.భేటీకి సంబంధించి 'ఎక్స్'లో స్పందించిన జైశంకర్.. అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ కావడం విశేషమన్న ఆయన.. భారత ప్రధాని మోదీ తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు వివరించారు. తమ ప్రజలు, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం భారత్-మాల్దీవుల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. అనంతరం ముయిజ్జు మాట్లాడుతూ.. తమ మిత్రదేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ఉంటుందని.. మాల్దీవులకు అవసరమైనప్పుడల్లా సహాయాన్ని అందిస్తుందని అన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లను అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి

**నాలుగు రాష్ట్రాల సిఎంలు ఇప్పటికే ముందుకు వచ్చారు**
**రిజర్వేషన్ల అమలుకు ప్రధాని మోడీ నిర్దుష్ట హామీ**
**రిజర్వేషన్లు అన్ని కుటుంబాలకు అందుబాటులోకి రావాలి**
**ఢిల్లీలో మీడియాతో మందకృష్ణ మాదిగ**

**న్యూఢిల్లీ,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్) :**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రధాని మోదీ నిర్దిష్టంగా హామీ ఇచ్చారని చెప్పారు. దిల్లీలో మందకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకారంలో మోదీ, అమిత్‌షా పాత్ర ఎంతో ఉంది. ప్రధాని, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి. వర్గీకరణ డిమాండ్ ఉన్న ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలి. వెంటనే అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని మోదీకి విజ్ఞప్తి చేశా. సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ప్రతి జడ్జికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 70 ఏళ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేదు. వర్గీకరణకు మద్దతుగా నిలిచిన ప్రతి నాయకుడికీ కృతజ్ఞతలు చెబుతున్నా. ఎస్సీ వర్గీకరణను దక్షిణాదిలో నలుగురు సీఎంలు వెంటనే స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్వాగతిస్తున్నట్లు చెప్పారని మందకృష్ణ మాదిగ అన్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం జరిగిన టీడీపీ పోలిట్‌బ్యూరో సమావేశంలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని సంతోషం వ్యక్తం చేశారు. ఆయనను కలిసి ధన్యవాదాలు తెలుపుతామన్నారు. విదేశీ పర్యటన నుంచి రాగానే సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసి ధన్యవాదాలు చెబుతామని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. కాగా మందకృష్ణ మాదిగ శుక్రవారం రాత్రి ఢిల్లీలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వారిని కలిసారు. . దాదాపు 30 నిమిషాలపాటు ప్రధానితో భేటీ అయిన మందకృష్ణ ఎస్సీ వర్గీకరణకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, మంద కృష్ణను ఆప్యాయంగా పలకరించి హత్తుకున్న ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ. తెలుగు రాష్టాల్లో్ర వర్గీకరణ త్వరితగతిన అమలు అయ్యేలా చూడాలని కోరారు. వర్గీకరణ అంశంపై కొందరు సుప్రీం కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్న నేపథ్యంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుగ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది.

# సుంకిశాలపై కాంగ్రెస్ దాగుడుమూతలు

**సూర్యాపేట,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

సుంకిశాల ప్రాజెక్టు పనులు చేపడుతున్న ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, సీఎం చేతగానితనం వల్లే ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిందని వ్యాఖ్యానించారు. హడావుడిగా, ఆగమాగం పనులు చేయించడం వల్లే రిటైనింగ్ వాల్ కూలినట్టు తెలుస్తోందని అన్నారు. ప్రమాదం జరిగిన దాదాపు వారం రోజుల పాటు ఆ విషయం బయటకు రాకుండా ప్రభుత్వం దాచిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల హైదరాబాద్ ప్రజలకు తీరని నష్టం జరిగిందని, కోట్లాది రూపాయల ప్రజల సంపద నీట మునిగిందని అన్నారు. హైదరాబాద్ నగరానికి తాగునీటి కష్టాలు ఉండకూడదని తాము సుంకిశాల ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ప్రాజెక్టును పట్టించుకోలేదని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై కాంగ్రెస్ అడ్డగోలు విమర్శలు చేసింది. అవన్నీ అబద్దాలేనని తేలిపోయింది. ఇప్పుడు అక్కడ పది లక్షల క్యూసెక్కుల వరద పోతున్నా బ్యారేజీ చెక్కు చెదరలేదు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. కేసీఆర్‌కు పేరు వస్తదని ఈ ప్రభుత్వం ఆ పనిచేయడం లేదని దుయ్యబట్టారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# గూగుల్ ప్రధాన కార్యాలయంలో సీఎం రేవంత్





### పలు అంశాలపై అధికారులతో చర్చ
### సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం

**హైదరాబాద్,ఆగస్టు10(పీపుల్స్ మోటివేషన్) :**

అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (అఓ ఖీ।లజీనిబిఠ ఖీ।టటా), మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందన్నారు. హైదరాబారద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

## రుణమాఫీతో రైతు ముఖాల్లో ఆనందం

### గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తికి 431.50 కోట్లు విడుదల
### రైతు అవగాహనా సదస్సులో మంత్రి పొన్నం




**సిద్దిపేట,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరంలో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అక్కన్నపేట మండలం రామవరం రైతు వేదిక క్లస్టర్‌లో మంత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన పొన్నం.. ఇప్పటికే లక్షన్నర లోపు ఉన్నవారికి రుణమాఫీ జరిగిందన్నారు. వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు. వ్యవసాయంలో సంప్రదాయ పంటల్లో వచ్చే ఆదాయం కన్నా అధిక ఆదాయం రావాలంటే భిన్నమైన పంటలు వేయాలని మంత్రి సూచించారు. మీకు కావాల్సిన పథకాలపై దరఖాస్తు చేసుకున్న నుంచి బ్యాంక్ లోన్ల వరకు అన్ని ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టుకి 431.50 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూడాలన్నారు. ఈ క్రమంలో వారం రోజుల్లో రూ. 2లక్షల వరకూ రైతు రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచారని మంత్రి కొనియాడారు. ఇప్పటికే రూ.లక్ష లోపు, రూ. 1.50లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు మాఫీ చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. వచ్చే వారం రోజుల్లోగా రూ. 2లక్షల వరకు మాఫీ చేసి అన్నదాతలకు అండగా నిలుస్తామని చెప్పుకొచ్చారు. సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ రాని వారు ప్రతిపక్షాల మాటలకు భయపడి ఆందోళనకు గురి కావద్దని సూచించారు. నగదు జమ కాని వారు కంగారు పడొద్దని, మాఫీకి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి చెప్పారు. గృహ జ్యోతి పథకం కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే వంట గ్యాస్ అందని లబ్ధిదారులు స్థానిక మండల కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని మంత్రి పొన్నం చెప్పారు. వ్యవసాయంలో మంచి లాభాలు ఆర్జించాలంటే సంప్రదాయ పంటలకు భిన్నంగా వాణిజ్య పంటలు వేయాలని రైతులకు సూచించారు. అధిక ఆదాయం పొందేందుకు భిన్నమైన పంటలు ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు.

## మేఘాకు దోచిపెడుతున్న సీఎం రేవంత్

### సుంకిశాల కూలి పదిరోజులైనా పట్టించేది
### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణలు

**హైదరాబాద్,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

కాంట్రాక్టుల పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డికి రాష్ట్ర సంపద దోచి పెడుతున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. నాసిరకం పనులు చేస్తుందంటూ మేఘా కంపెనీకి కేంద్ర ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కూలిపోయి 10రోజులు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి రాలేదా అంటూ ఆయన మండిపడ్డారు. సుంకిశాల పనులు మేఘా కంపెనీయే చేసిందని, అలాంటిది కొడంగల్‌లో చేయబోతే పనులను సైతం ముఖ్యమంత్రి అదే కంపెనీకి ఇవ్వబోతున్నట్లు మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మేఘా కృష్ణారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి సీబీఐకి ఫిర్యాదు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడేమో క్రిమినల్ కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డికే సీఎం దోచిపెడుతున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో గొర్రెలను తినేటోడు పోయి.. బర్రెలను తినేటోడు వచ్చాడని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దోచుకున్న అవినీతి సొమ్ములో రేవంత్ రెడ్డి వాటా అడుగుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని చెప్పుకొచ్చారు. వీరిద్దరికి మధ్యవర్తిగా కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డి సెటిల్మెంట్ చేస్తున్నట్లు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

## ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనకు కృషి

### ఫైలేరియా రహితంగా తెలంగాణ అభివృద్ధి
### కేంద్రమంత్రితో వర్చువల్ మీటింగ్‌లో దామోదర

**హైదరాబాద్,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

అసలే వర్షాకాలం కావడంతో రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. వ్యాధుల నివారణపై చర్చించడానికి కేంద్ర మంత్రితో రాష్ట్ర మంత్రి వర్చువల్‌గా సమావేశం అయ్యారు. ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ అధ్యక్షతన నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో దామోదర్ శనివారం పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయం నుంచి దామోదర్ ఇందులో పాల్గొన్నారు. వీటి నిర్మూలన కోసం సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాలలో 14 ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.తెలంగాణలో ఫైలేరియా, నులిపురుగుల నివారణకు చేపడుతున్న చర్యలను దామోదర్.. కేంద్రమంత్రికి వివరించారు. సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాలో 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజలకు బోదకాలు వ్యాధి, నులిపురుగుల నివారణకు ఆగస్టు 10 నుంచి మందులుపంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇందుకుగానూ 2,600 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఇందులో భాగస్వామ్యం చేశామన్నారు. అలాగే 2,522 మంది డ్రగ్ అడ్మినిస్ట్రేటర్లు క్షేత్రస్థాయిలో సేవలందిస్తారని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా నివారణకు చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహనపత్రాలను, బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. తెలంగాణను ఫైలేరియా నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. వర్చువల్‌గా జరిగిన ఈ కార్యక్రమంలో బిహార్, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు పాల్గొనగా.. తెలంగాణ నుంచి ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా ఉన్నారు.

## కూటమి అభ్యర్థిని తేల్చుకోవడం లేదు

**విశాఖపట్నం,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ దూసుకుపోతోంది. జీవీఎంసీ కార్పొరేటర్లతో ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారు. నియోజకవర్గాల వారీగా ఎంపీటీసీలు, జెడ్పీటీసీ కౌన్సిలర్లతో సమవేశమయ్యారు. నేటితో ఉమ్మడి విశాఖ జిల్లాలో మొదటి విడత ప్రచారం పూర్తి కానుంది. అభ్యర్థి ఎవరనేది కూటమి నేతలు తేల్చుకోలేకపోతున్నారు. అభ్యర్థి ఎంపికపై బేధాభిప్రాయాలు కారణంగా కూటమి నాయకులు తర్జనభజన పడుతున్నారు. కార్పొరేటర్ల సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, 12వ తేదీన నామినేషన్ వేస్తున్నానని.. ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 30వ తేదీ తర్వాత తమ వ్యూహం ఏంటో మీకు అర్థమవుతుందని బొత్స అన్నారు.

## బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం

### సావోపాలో వద్ద కుప్ప కూలిన విమానం
### 61మంది ప్రయాణికుల దుర్మరణం

**న్యూఢిల్లీ,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్) :**

బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. సావోపాలో వద్ద ఓ విమానం అదుపు తప్పి కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 61 మంది ప్రాణాలు కోల్పోయారు. సోషల్ మీడియాలో ఈ ప్రమాద దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. గాల్లో అదుపు తప్పి చక్కర్లు కొట్టిన విమానం ఒక్కసారిగా కూలిపోయింది. భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. ఘటనా స్థలానికి పక్కనే ఇళ్లున్నాయి. వాటి వెనకాల చెట్ల పొదల్లో కూలిపోయింది. విమానంలో ఉన్న వాళ్లలో ఒక్కరు కూడా ప్రాణాలతో లేరని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఓ ఇల్లు ధ్వంసమైనట్టు తెలిపారు. స్థానికులకు ఎలాంటి గాయాలు కాలేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాకియో లూలా డా సిల్వా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ ఓ నిముషం మౌనం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనపై స్పందించింది. కాస్కావెల్ నుంచి టేకాఫ్ అయిన విమానం..విన్హెడో టౌన్‌లో ప్రమాదానికి గురైనట్టు వెల్లడించింది. అయితే...ఈ ప్రమాదానికి కారణమేంటన్నది మాత్రం ఇంకా తెలియలేదని వివరించింది. విచారణ జరుగుతోందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని తెలిపింది. ప్రస్తుతానికి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పుతోంది. ప్రమాదానికి ముందు చేసిన ట్రాకింగ్ ప్రకారం విమానం 4,100 అడుగుల ఎత్తులో ఉంది. సావోపాలోకి వచ్చే సమయంలోనే ఇలా కుప్ప కూలిపోయింది. ప్రత్యక్ష సాక్ష్యులు ఈ ప్రమాదాన్ని తలుచుకుని వణికిపోతున్నారు. కొంచెంలో పెను ప్రమాదం తప్పిందని, లేకపోతే విమానం నేరుగా తమ ఇళ్లపై పడిపోయేదని వివరిస్తున్నారు. ఈ శబ్దం వినగానే ఒక్కసారిగా గుండె ఆగిపోయినట్టుగా అనిపించిందని అంటున్నారు. ఈ శబ్దం విన్న వెంటనే చాలా మంది బయటకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇళ్ల వెనకాలే పొదల్లో విమానం పడిపోవడాన్ని చూసి షాక్ అయ్యారు.

## తెలంగాణలో కొత్త విమనాశ్రయాల ఏర్పాటు

### పరిశీలిస్తామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు

**హైదరాబాద్,ఆగస్ట్10(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తామని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. తల్లిపేరు మీద మొక్క నాటాలన్న ప్రధాని మోడీ సూచనలతో ప్రతి ఒక్కొ మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । ఆగస్టు । 11 । 2024


# గోల్డ్ మెడల్‌ని ఇద్దరు పంచుకున్నారు?

ఒలంపిక్స్ లాంటి విశ్వ క్రీడల్లో సత్తా చాటాలని ప్రతి ఒక్క క్రీడాకారుడు కూడా ఆశపెట్టుకుంటూ ఉంటాడు అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఒలంపిక్స్ క్రీడల్లో మెడల్స్ సాధించడం కోసం ఏళ్ల తరబడి కఠినమైన శిక్షణ తీసుకోవడం చేస్తూ ఉంటారు. ఫిట్నెస్, మెయింటైన్ చేస్తూ కఠినమైన శిక్ష తీసుకుంటూ తమ క్రీడా విభాగంలో అత్యున్నతమైన ప్రతిభ సాధించి ప్రపంచ ఛాంపియన్గా నిలవాలని ఆశపడుతూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఒలంపిక్స్ లో పాల్గొనే సమయం వచ్చినప్పుడు ఒత్తిడిని జయించి అత్యుత్తమ ప్రదర్శనతో మెడల్ సాధించడం చేస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు వరకు ఇలా ఒలంపిక్స్ లో ఎంతో మంది క్రీడాకారులు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ బ్రాంచ్ మెడల్ సాధించడం చూసాము. కానీ ఒకే మెడల్ ని ఏకంగా ఇద్దరు క్రీడాకారులు సాధించడం గురించి ఎప్పుడన్నా విన్నారా.. అదేంటి ఒలంపిక్స్ లో అలా ఎలా కుదురుతుంది. ఒక మెడల్ కేవలం ఒక అథ్లేట్ కి మాత్రమే కేటాయిస్తారు కదా అంటారా.. ఒలంపిక్స్ క్రీడల్లో ఒకసారి గోల్డ్ మెడల్ను ఇద్దరు క్రీడాకారులు షేర్ చేసుకున్న ఒక ఆసక్తికర ఘటన జరిగింది. ఇక ఇందుకు సంబంధించిన వార్త కాస్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది అని చెప్పాలి. సాధారణంగా అయితే ఒలంపిక్స్ లో ఏ విభాగంలో అయినా గెలుపొందిన వారికి గోల్డ్ మెడల్ దక్కుతుంది. కానీ 2020 టోక్యో ఒలంపిక్స్ లో మాత్రం పురుషుల హై జంప్లో ఇద్దరు క్రీడాకారులకు బంగారు పతకం దక్కింది. అదెలా అంటే ఖతార్కు చెందిన ముంతాజ్ ఎస్సా భర్సిం ఇటలీకి చెందిన జియాన్ మార్కో టాంబరి హై జంప్లో 3.37 మీటర్ల ఎత్తు జంప్ చేశారు. దీంతో పోటీలో కొనసాగుతారా గోల్డ్ మెడల్ ను పంచుకుంటారా అని రిఫరి అడగగా మెడల్ ను పంచుకునేందుకు ఇద్దరు క్రీడాకారులు అంగీకరించారు. దీంతో ఒకే గోల్డ్ మెడల్ ఇద్దరికీ వచ్చేసింది.



## కోలుకుంటున్న షమి..



టీమిండియాలో స్టార్ ఫేసర్ గా కొనసాగుతూ ఉన్నాడు మహమ్మద్ షమి. తన ఆట తీరుతో కోట్లాదిమంది అభిమానుల మనసులు గెలుచుకోగలిగాడు అన్న విషయం తెలిసిందే. అయితే అటు ఫిట్నెస్ సమస్యలు వేధిస్తున్నప్పటికీ ఎప్పుడు గాయాలనుంచి కోలుకుంటూ పదును పెట్టిన కత్తిలా ఎప్పుడూ టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి అదరగొడుతూ ఉంటాడు అన్న విషయం తెలిసిందే. గతంలో గాయం నుంచి కోలుకుని భారత జట్టులోకి వచ్చిన మహమ్మద్ షమీ ఇండియా వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ టోర్నీలో ఎంత అద్భుతమైన ప్రదర్శన చేశాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భారత జట్టు ఒక్క ఓటమి కూడా లేకుండా ఫైనల్ వరకు దూసుకెల్లగలిగింది అంటే అందుకు మహమ్మద్ షమీ కూడా ఒక కీలకమైన కారణం అని చెప్పాలి. తన పదునైన బౌలింగ్ తో ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తూ.. తన స్వింగ్ బంతులతో వికెట్లు పడగొడుతూ అదరగొట్టాడు మొహమ్మద్ షమీ. అంతే కాదు వన్డే వరల్డ్ కప్ టోర్నీలో టాప్ వికెట్ టేకర్ గా నిలిచాడు అన్న విషయం తెలిసిందే. అయితే వరల్డ్ కప్ తర్వాత గాయం బారిన పడిన షమీ ఇక తర్వాత క్రికెట్ కి దూరం అయిపోయాడు. చీలమండ గాయానికి సర్జరీ కూడా చేయించుకున్నాడు. ప్రస్తుతం గాయం నుంచి కోలుకొని.. మళ్లీ టీం ఇండియాలోకి రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు ఈ స్టార్ ప్లేయర్. ఈ క్రమంలోనే అతని రీఎంట్రీ ఎప్పుడు ఉంటుందా అని అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు అని చెప్పాలి. కాగా ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఆయన రీహాబిలేషన్ ఫైనల్ స్టేజికి చేరుకుంది. ఈ క్రమంలోనే సెప్టెంబర్ లో బంగ్లాదేశ్ తో జరిగే టెస్టుల్లో శమీ జట్టులోకి పునరాగమనం చేయబోతున్నాడని క్రీడా వర్గాల నుంచి సమాచారం. దులీప్ ట్రోఫీలో ఒక్క మ్యాచ్లో అయినా అతని ఆడించి.. ఫిట్నెస్ టెస్ట్ చేయాలని సెలక్టర్లు భావిస్తున్నారట. ఇక ఆ మ్యాచ్లో ఆడిన తర్వాత ఎలాంటి ఫిట్నెస్ సమస్యలు రాకపోతే నేరుగా భారత జట్టులోకి తీసుకోవాలని అనుకుంటున్నారట సెలక్టర్లు.

## దటీజ్ నీరజ్ చోప్రా..





ప్రస్తుతం పారిస్ వేదికగా క్రీడల పండుగగా పిలుచుకునే ఒలంపిక్స్.. ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతూ ఉన్నాయి అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఎంతోమంది క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ..పథకాలను కైవసం చేసుకుంటున్నారు. అయితే ఇక ఈ పారిస్ ఒలంపిక్స్ లో భారత్ కేవలం కాంస్య పథకాలతో మాత్రమే సరిపెట్టుకుంటూ వచ్చింది అన్న విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలోనే వినేష్ పొగాట్ బంగారు పతకం ఆశలు కలిగించినప్పటికీ ఇక అధిక బరువు కారణంగా ఆమె అనర్హత వేటుకు గురయ్యారు. దీంతో అందరి ఆశలు గల్లంతయ్యాయి. ఈ సమయంలోనే గత ఒలంపిక్స్ లో బంగారు పతకాన్ని గెలిపించి వందేళ్ళ భారత కలను నెరవేర్చిన నీరజ్ చోప్రా పై ఆశలు పెట్టుకున్నారు అందరూ. అనుకున్నట్లుగానే అతను అద్భుతమైన ప్రదర్శన చేసి ఫైనల్ లోకి దూసుకు వెళ్ళాడు. దీంతో ఫైనల్లో తప్పకుండా విజయం సాధించి నీరజ్ చోప్రా మరో బంగారు పథకాన్ని గెలిచి తీరుతాడు అని అందరూ అనుకున్నారు. కానీ ఊహించని రీతిలో ఫైనల్ లో సెకండ్ ప్లేస్ లో నిలిచిన నీరస చోప్రా సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు అన్న విషయం తెలిసిందే. దీంతో నీరజ్ గెలిచిన ఆ సిల్వర్ మెడల్.. ఇండియాకు బంగారు పతకంలా మారిపోయింది. అయితే నీరజ్ చోప్రా కాకుండా మిగతా అందరూ క్రీడాకారులు కేవలం కాంస్య పథకాలు మాత్రమే గెలిచిన నేపథ్యంలో పారిస్ ఒలంపిక్స్ ముగింపు వేడుకలో రెండు కాంస్య పథకాలు గెలిచిన మను భాకర్ తో కలిసి నీరజ్ చోప్రా భారత పతాకదారిగా ఉండాల్సి ఉంది. అయితే ఈ విషయంలో అటు నీరజ్ చోప్రా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాడు అని చెప్పాలి. భారత హాకీ టీం కాంస్యం సాధించడంలో కీలక పాత్ర పోషించి రిటైర్మెంట్ ప్రకటించిన శ్రీ జైష్ కు భారత పతాకదారి అవకాశం ఇవ్వాలని పి.టి.ఉష సూచించగా.. తాను కూడా ఇదే విషయంపై ఆలోచిస్తున్నట్లు నీరజ్ సమాధానం ఇచ్చాడట. ఈ విషయాన్ని ఐఓఏ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిద్దాము అంటూ నీరజ్ చెప్పారట. ఇక ఈ విషయం తెలిసి నీరజ్ క్రీడా స్ఫూర్తిగా అందరూ హాట్సాఫ్ చెబుతున్నారు. ఇక అతను సిల్వర్ గెలిచిన నిజంగా మనసు మాత్రం బంగారమే అంటూ కామెంట్ చేస్తున్నారు.

## వినేష్ పొగాట్ రాజ్యసభకు వెళ్లలేదు..



వినేష్ పొగాట్.. ఆమె ఒక యోధురాలు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ముందుకు సాగింది. లైంగిక ఎదురయ్యాయి అంటూ ఎదురవుతున్నాయి అంటూ ధర్నా చేపట్టింది. ఏకంగా ఒలంపిక్స్ లో మెడల్ తో నిలబడాల్సిన వినేష్ పొగాట్.. రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలంటూ అర్థించింది. అలాంటి ఈ రెజ్లర్ ఇటీవల ఒలంపిక్స్ లో అందరి మనసులు గెలిచేసింది. ఇక ఎంతోమంది క్రీడాకారులను ఓడిస్తూ ఏకంగా 50 కేజీల రెస్లింగ్ విభాగంలో ఫైనల్స్ వరకు చేరింది. దీంతో ఆమె తప్పకుండా గోల్డ్ మెడల్ సాధించి తీరుతుంది అని అభిమానులు అందరూ కూడా భారీగానే ఆశలు పెట్టుకున్నారు. కేవలం అభిమానులు మాత్రమే కాదు 130 కోట్ల మంది భారతీయులు కూడా వినేష్ గోల్డ్ గెలిచి భారత్కు తిరిగి రావాలి అని ప్రార్థించారు. కానీ విధి మరోలా తలచింది. ఏకంగా 100 గ్రాముల అధిక బరువు కారణంగా సెమీఫైనల్ గెలిచి ఫైనల్ వెళ్లిన వినేష్ పొగాట్ పై అనర్హత వేటు పడింది. దీంతో ఇండియన్స్ అందరూ కూడా నిరాశలో మునిగిపోయారు అన్న విషయం తెలిసిందే. అయితే ఆమె ఇలా అనర్హత వేటుకు గురైనప్పటికీ.. ఆమె తమ దృష్టిలో మాత్రం ఛాంపియన్ అని ఎంతో మంది సోషల్ మీడియాలో ఆమెకు మద్దతుగా నిలుస్తూ వచ్చారు. అయితే ఇలా ఒలంపిక్స్ లో అసమాన్యమైన ప్రతిభ కనబరిచి చివరికి అనర్హత వేటుకు గురైన వినేష్ పొగాట్ కు మరింత గౌరవం ఇచ్చే ఆమెను రాజ్యసభకు ఎంపిక చేయాలి అంటూ డిమాండ్లు ఎక్కువ అవుతున్నాయి అన్న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఉన్న వయస్సు దృశ్య వినేష్ రాజ్యసభకు వెళ్లలేరు. ఎందుకంటే పెద్దల సభగా పిలుచుకునే రాజ్యసభకు పంపించాలి అంటే కనీస వయస్సు 30 సంవత్సరాలు నిండి ఉండాలి. కానీ ప్రస్తుతం వినేష్ పొగాట్ వయసు 29 సంవత్సరాలు. ఆగస్టు 25 నాటికి ఆమె 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతుంది. అయితే సెప్టెంబర్ మూడవ తేదీన రాజ్యసభ ఎన్నిక జరగాల్సి ఉన్నప్పటికీ.. ఆగస్టు 21వ తేదీ నాటికి నామినేషన్ పూర్తవుతుంది. దీంతో వినేష్ పొగాట్ ను రాజ్యసభకు పంపాలి అంటే మాత్రం ఇంకొంత కాలం పాటు వెయిట్ చేయక తప్పదు.

## ఐపీఎల్‌పై కన్నేసిన ద్రవిడ్..



ఐపీఎల్ లోకి రీఎంట్రీ ఇస్తోన్న ద్రవిడ్ ఏ జట్టు అయినా సరైన కోచ్ ఉంటే విజయాలు సాధించక తప్పదు. టీమిండియాలో కూడా అలాగే జరిగింది. ఇండియా టీమ్‌కు హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ వ్యవహరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన పదవి నుంచి వైదొలిగినప్పటికీ మార్కెట్లో మాత్రం ఆయనకు ఫుల్ డిమాండ్ ఉంది. టీమిండియా విజయాల్లో రాహుల్ ద్రవిడ్ పాత్ర కీలకం అనే చెప్పాలి. ద్రవిడ్ కోచింగ్ లోనే టీ20 వరల్డ్ కప్ 2024ను టీమిండియా సాధించింది. ఆతర్వాత హెడ్ కోచ్ పదవి కాలం ముగియడంతో ద్రవిడ్ కోచ్ పదవి నుంచి వైదొలిగారు. ప్రస్తుతం ఆయన ఖాళీగానే ఉన్నారు. ఈ సమయంలోనే ఆయన్ని తమ జట్టుకు కోచ్‌గా తీసుకోవాలని అనేక జట్లు పోటీ పడుతున్నాయి. కానీ ద్రవిడ్ మాత్రం ఇంకా ఏ జట్టుకూ మొగ్గు చూపడం లేదు. అయితే క్రిక్ బజ్ నివేదిక ప్రకారంగా రాహుల్ ద్రవిడ్ రాజస్థాన్ రాయల్స్ జట్టుకు కోచ్ అవుతారనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఆ జట్టుకు కోచ్‌గా శ్రీలంక స్టార్ క్రికెటర్ కుమార సంగక్కర ఉన్నారు. ఆయన స్థానంలోకే ఇప్పుడు రాహుల్ ద్రవిడ్ వెళ్లనున్నాడనే మాట వినిపిస్తోంది. మరోవైపు సంగక్కరను కూడా ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ప్రధాన కోచ్ బాధ్యతలను ఇచ్చే అవకాశం ఉంది. ఇంగ్లండ్ జట్టుకు ప్రధాన కోచ్‌గా ఉన్న మాథ్యూ వేడ్ గత నెలలోనే తన పదవిని వదిలిపెట్టారు. ప్రస్తుతం ఆయన స్థానం ఖాళీగానే ఉంది. ఆయన స్థానంలోకే ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ క్రికెట్ డైరెక్టర్‌గా ఉన్న సంగక్కర వెళ్లనున్నట్లు తెలుస్తోంది. టీమిండియా ప్రధాన కోచ్ పదవి నుంచి ద్రవిడ్ వైదొలిగినప్పుడు చాలా ఫ్రాంచైజీలు ఆయన కోసం పోటీ పడ్డాయి. ద్రవిడ్ స్థానంలోకి కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు మాజీ మెంటార్ గౌతమ్ గంభీర్ టీమిండియా ప్రధాన కోచ్ అయ్యారు. ద్రవిడ్ కూడా గతంలో 2014లో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు మెంటార్‌గా ఉన్నారు. అందుకే ఆయన్ని పూర్తి స్థాయిలో కోచ్‌గా రాజస్థాన్ రాయల్స్ తీసుకోనుంది.

## 10 గంటల్లో 4.6 కేజీలు తగ్గిన రెజ్లర్!

పారిస్ ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పతకం సాధించే అవకాశం కోల్పోవడంతో.. మరో రెజ్లర్ అమన్ సెహ్రావత్ విషయంలో మేనేజ్‌మెంట్ జాగ్రత్తలు తీసుకుంది. కాంస్య పోరు కోసం బరిలోకి దిగిన అమన్.. బరువుపై శ్రద్ధ తీసుకొన్నట్లు రెజ్లింగ్ వర్గాలు తెలిపాయి. సెమీస్‌లో ఓటమి తర్వాత గత గురువారం నాడు అమన్ బరువు 61.5 కేజీలు ఉందట. దీంతో కాంస్య పోరు (శుక్రవారం రాత్రి) నాటికి 57 కేజీలకు వచ్చేందుకు కఠినంగా శ్రమించాడు. కేవలం 10 గంటల వ్యవధిలో ఏకంగా 4.6 కేజీలు తగ్గాడు. దానికోసం సీనియర్ కోచ్‌లు జగమందర్ సింగ్, వీరేందర్ దహియాతోపాటు మరో ఆరుగురి బృందం కష్టపడింది. దానిని ఓ మిషన్‌లా తీసుకొని పనిచేశారు. గురువారం రాత్రి 6.30 గంటలకు అమన్ సెమీస్‌లో తలపడ్డాడు. ఆ బౌట్‌లో ఓటమిని చవిచూశాడు. దీంతో కాంస్య పోరులో తలపడే అవకాశం మాత్రమే ఉంది. అందుకోసం శుక్రవారం ఉదయం అమన్ బరువును తూచారు. సరిగ్గా 10 గంటల సమయం మాత్రమే ఉంది. భారత బృందం అమన్‌ను గంటపాటు వేడినీళ్ల స్నానం, ఆగకుండా గంటసేపు ట్రెడ్‌మిల్‌పై రన్నింగ్ చేయించి జిమ్‌కు తీసుకెళ్లారు.



అక్కడ కఠినమైన కసరత్తులు చేయించారు. మళ్లీ 30 నిమిషాల బ్రేక్ ఇచ్చారు. దాదాపు ఐదు సెషన్లపాటు ఐదేసి నిమిషాల చొప్పున సానా బాత్ చేయించారు. చివరి సెషన్ నాటికి 900 గ్రాములు అధిక బరువు ఉన్నట్లు కోచ్‌లు గుర్తించారు. దీంతో నెమ్మదిగా జాగింగ్ చేయమని అమన్‌కు సూచించారు. ఇలా 15 నిమిషాలు చేయించారు. అప్పుడు సమయం శుక్రవారం ఉదయం 4.30 గంటలు. అప్పటికి అమన్ బరువు 56.9 కేజీలకు చేరాడు. అంటే తాను పోటీ పడిన వెయింట్ (57కేజీలు) కంటే వంద గ్రాములు తక్కువే ఉన్నాడు. దాంతో భారత బృందం ఊపిరిపీల్చుకుంది. ఈ సమయంలో నిద్ర కూడా పోలేదని అమన్ తెలిపాడు. రెజ్లింగ్‌కు సంబంధించిన వీడియోలు చూస్తూ ఉండిపోయినట్లు చెప్పాడు. ఒలింపిక్స్‌లో వ్యక్తిగత పతకం గెలిచిన అతి పిన్న వయసు భారత అథ్లెట్‌గా అమన్ (21 ఏళ్ల 24 రోజులు) చరిత్ర సృష్టించాడు..

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## గ్లామర్ డోస్ పెంచిన ఐశ్వర్య



దక్షిణ భారత చిత్రపరిశ్రమలో ప్రతి ఒక్కరికీ బాగా పరిచయమున్న హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ .కెరీర్ ఆరంభంలో హోమ్లీ గర్ల్‌గా ముద్ర వేసుకున్న ఈమె.. ఇపుడు గ్లామర్ డోస్ పెంచి ప్రతి ఒక్కరినీ ఆశ్చపరుస్తున్నారు. పా. రంజిత్ దర్శకత్వంలో 2011లో వచ్చిన 'అట్టకత్తి' సినిమాలో ఒక మంచి పాత్ర ద్వారా ఐశ్వర్య రాజేష్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'పుత్తగం' సినిమాలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. 'రమ్మీ' సినిమాలో విజయ్ సేతుపతి సరసన నటించారు. అయితే, 'కాక్కాము÷–టటై' సినిమా ఆమె సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌లా నిలిచింది. ఫలితంగా కోలీవుడ్ సరిహద్దులను దాటి తెలుగు, మలయాళ భాషల్లో కూడా వరుస అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. మధ్య లేడీ ఓరియంటెడ్ పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'ఫర్హానా'లో ఆమె ఒక ముస్లిం గృహిణిగా, ఇద్దరు పిల్లల తల్లిగా పోషించిన పాత్రకు ప్రశంసు వచ్చాయి. సినిమాలే కాకుండా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో సైతం ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన తాజా ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటారు. అయితే ఎప్పుడూ కూడా లిమిట్ దాటింది లేదు. కానీ ఇటీవలికాలంలో ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. ఈ మధ్య ఆమె స్పెషల్ ఫొటో షూట్‌ల పేరుతో ఎక్స్‌పోజ్ చేస్తూ, సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తున్నారు. దీంతో సినీ ప్రేక్షకులే కాదు ఆమె ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు ఆమె హోమ్లీ గర్ల్ గానే కనిపించింది. ప్రేక్షకులు కూడా ఆమెను అలాగే ఇష్టపడుతూ వచ్చారు. కానీ, ఒక్కసారిగా ఇలా గ్లామర్ టచ్ ఇవ్వడంతో ఆమె ఫ్యాన్సే కాదు, నెటిజన్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. మరి కాంపిటేషన్‌లో తనూ ఉండాలని అనుకుంటుందో, లేదంటే గ్లామర్ టచ్ ఇవ్వకుంటే అవకాశాలు రావని అనుకుంటుందో తెలియదు కానీ.. తను కూడా ఎక్స్‌పోజింగ్‌కు రెడీ అన్నట్లుగా సిగ్నల్స్ పంపుతుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. హోమ్లీని పక్కనెట్టి గ్లామర్‌ని నమ్ముకుంటున్న ఈ భామకు ముందు ముందు ఎలాంటి అవకాశాలు వరిస్తాయో చూడాలి.

## అభిమానులకు థాంక్స్ చెప్పిన మహేశ్ బాబు



తన అభిమానులను ఉద్దేశించి నటుడు మహేశ్‌బాబు ఆసక్తికర పోస్ట్ పెట్టారు. శుక్రవారం తన పుట్టినరోజుని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆయన థాంక్యూ చెప్పారు. 'నిన్న నా పుట్టినరోజు సందర్భంగా మీరు పంపించిన సందేశాలు, చూపించిన ప్రేమాభిమానాలు చూసి ఆనందంతో ఉప్పొంగిపోయా. మీరందరూ ఈ స్పెషల్ డేని నాకు మరింత ప్రత్యేకంగా మారేలా చేశారు. ప్రతి ఏడాది మీరు నాపై చూపిస్తోన్న ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. లవ్ యూ' అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'లవ్ యూ అన్నా' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మహేశ్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారీ కటౌట్లు ఏర్పాటుచేసి కేకులు కట్ చేసి తమ ప్రేమను చాటుకున్నారు. మరోవైపు, మహేశ్ నటించిన 'మురారి' మూవీ రీ రిలీజ్ అయ్యింది. ఈసందర్భంగా ఆయా థియేటర్ల వద్ద సినీప్రియుల సందడి కనిపించింది. ఇక, సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది ఆరంభంలో 'గుంటూరుకారం'తో ప్రేక్షకులకు వినోదాన్ని అందించారు మహేశ్. ప్రస్తుతం ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం సన్నద్ధమవుతున్నారు. రాజమౌళి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. మహేశ్ 29వ చిత్రమిది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించ బోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు.

## బాలకృష్ణ అన్‌స్టాపబుల్‌లో చిరంజీవి

బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో 'అన్‌స్టాపబుల్'. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో కొత్త సీజన్ కోసం సిద్ధమవుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయి. కొత్త సీజన్ సరికొత్త సర్‌ప్రైజ్‌లతో సిద్ధమవుతోంది. ఇప్పటికే చిత్ర పరిశ్రమలోని కథానాయకులు, దర్శకులు, ఇతర ప్రముఖులతో సందడి చేసిన ఈ షో ఇప్పుడు మరింత జోష్‌తో సాగనుంది. ఈసారి ముఖ్య అతిథిగా అగ్ర కథానాయకుడు చిరంజీవి రాబోతున్నారు. అధికారికంగా ప్రకటన వెలువడటమే తరువాయి. చిరు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడవచ్చని టాక్ వినిపిస్తోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో చిరంజీవి, బాలకృష్ణలది ప్రత్యేక స్థానం. మాస్ హీరోలుగా వాళ్లకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి స్టార్‌లు ఒకే వేదికపై కనిపిస్తే, అభిమానులకు అంతకుమించిన వినోదం ఏముంటుంది. చిరుతో పాటు, మరో అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా ఈ సారి పాల్గొంటారని తెలుస్తోంది. వీళ్లతో పాటు, మరికొన్ని సర్‌ప్రైజ్ ఉంటాయని తెలుస్తుంది. దీనిపై 'ఆహా' నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



## ఊటీలో సూర్య చిత్రం షూటింగ్

స్వల్పంగా గాయపడ్డ హీరో



దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో హీరో సూర్య తన 44 వ సినిమా చేస్తున్న సినిమా శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగినట్లుగా నిర్మాత పాండ్యన్ తెలియజేశారు. ఈ యాక్సిడెంట్‌లో హీరో సూర్యకు స్వల్ప గాయం అయిందని, వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించామని నిర్మాత పాండ్యన్ తెలిపారు. ఈ యాక్సిడెంట్‌లో సూర్య తలకు గాయమైనట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. సూర్య44 సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగింది. హీరో సూర్య తలకు చిన్న గాయమైంది. ట్రీట్‌మెంట్ కూడా పూర్తయింది. అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. త్వరలోనే మళ్లీ సూర్య యాక్టివ్‌గా షూటింగ్‌లో పాల్గొంటారు.. అని నిర్మాత రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ సినిమా ఊటీలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇటీవల అండమాన్‌లో షూటింగ్ పూర్తి చేసుకుని.. మేకర్స్ ఊటీకి షెడ్యూల్ ప్రారంభించారు. ప్రస్తుతం సూర్య సేఫ్‌గా ఉన్నారని, డాక్టర్స్ ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పినట్లుగా తెలుస్తోంది. సూర్య44 సినిమా విషయానికి వస్తే.. గ్యాంగ్‌స్టర్ డ్రామా కోసం టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ కార్తీక్ సుబ్బరాజ్‌తో చేతులు కలిపారు. 2ఆ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్, కార్తికేయ సంతానం వ్యవహరిస్తున్నారు. రీసెంట్‌గా సూర్య బర్త్‌డేని పురస్కరించుకుని ఈ సినిమా నుంచి స్పెషల్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో సూర్య బాడ్ యాష్‌గా కనిపించారు. గ్యాంగ్‌స్టర్‌గా అతని స్టాం÷–రగ్ స్క్రీన్ ప్రెజెన్స్ థ్రిల్లింగ్ రైడ్‌కు హామీ ఇచ్చినట్లుగా ఉంది. సూర్య సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో జోజు జార్జ్, కరుణాకరన్, జయరామ్ వంటి వారు ఇతర పాత్రలలో నటిస్తున్నారు.

## కెరీర్ చివరి దశలో ఉన్నా: అమీర్ ఖాన్



లాపతా లేడీస్' చిత్రాన్ని శుక్రవారం సాయంత్రం సుప్రీంకోర్టులో ప్రదర్శించారు. ఈ సినిమాను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌తో పాటు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు ఇతర రిజిస్ట్రీ అధికారులు వీక్షించారు. వారితోపాటు దర్శకురాలు కిరణ్‌రావు, నిర్మాత అమిర్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ చిత్రం గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు. 'కరోనా సమయంలో షూటింగ్స్ లేక ఇంట్లో ఉన్నప్పుడు నాకొక ఆలోచన వచ్చింది. అప్పుడు నా వయసు 56 ఏళ్లు. కెరీర్ పరంగా చివరిదశ అనిపించింది. మహా అయితే ఇంకో 15 సంవత్సరాలు పని చేస్తా. 70 ఏళ్ల తర్వాత నా లైఫ్ ఎలా ఉంటుందో ఎవరు చెప్పగలరు. ఇన్నేళ్ల కెరీర్‌లో నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఈ దేశం, సమాజం, పరిశ్రమ నాకెంతో ఇచ్చింది. దానిని తిరిగి ఇవ్వాలనుకున్నా. ఒక నటుడిగా ఏడాదికొక సినిమా మాత్రమే చేయగలను. కానీ, ఒక నిర్మాతగా గొప్ప కథలను ప్రేక్షకులకు అందించాలనుకున్నా. అలా నూతన దర్శకులు, రచయితలు, నటీనటులకు అవకాశం ఇవ్వాలనిపించింది. అందుకు నేను వేసిన తొలి అడుగు 'లాపతా లేడీస్'. ఇలాంటి టాలెంట్‌ను నేను ప్రోత్సహించాలనుకుంటున్నా. ఏడాదిలో ఐదారు చిత్రాలు నిర్మించాలనుకుంటున్నా. ఆ రకంగా ఇలాంటి అద్భుతమైన సినిమాలను సమాజానికి అందించవచ్చని ఆమిర్‌ఖాన్ అన్నారు. కిరణ్‌రావు మాట్లాడుతూ 'ఈ సినిమా అంత సులభంగా పూర్తి కాలేదు. ప్రేక్షకులు దీనిపై ఆదరణ చూపిస్తారా లేదా అనే విషయంలో తొలుత మాకు ఎలాంటి క్లారిటీ లేదు. ఎందుకంటే సినిమా, దానికి సంబంధించిన బిజినెస్ ఎంతో మారింది. ఇందులో స్టార్ హీరోలు, గ్లామర్ రోల్స్ లేవు కాబట్టి దీనిని డైరెక్ట్ ఓటీటీలోనే విడుదల చేయమని చాలామంది ఆమిర్‌కు సలహా ఇచ్చారు. ఎవరు ఎన్ని చెప్పినా మేము దీనిని థియేటర్‌లోనే రిలీజ్ చేసినందుకు ఆనందంగా అనిపించింది. ప్రేక్షకులు మాపై విశేష ఆదరణ చూపించారని అన్నారు. కిరణ్‌రావ్ దర్శకత్వంలో ఆమిర్ ఖాన్ తన సొంత బ్యానర్‌పై తెరకెక్కించిన సినిమా ఇది. 2001లో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువ వధువులు రైలు ప్రయాణంలో తప్పిపోయిన సంఘటనను ఇతివృత్తంగా దీన్ని తెరకెక్కించారు. లింగ సమానత్వాన్ని చాటిచెప్పే ఈ కామెడీ డ్రామా ఇది. ఈ ఏడాది మార్చిలో విడుదలై సినీ ప్రముఖులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైనా ఓటీటీలో దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. అంతేకాకుండా విడుదలకు ముందుగానే సెప్టెంబరు 8న ఈ సినిమాను ప్రతిష్ఠాత్మక టోరంటో ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టీఐఎఫ్ఎఫ్) వేడుకలో ప్రదర్శించారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com